
కీర్తనలు

# ఎంకి పాటలు



ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్

www.freegurukul.org



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజి
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస
అమ్మ శారదా దేవి
గురు వివేకానంద
గురు సాయిబాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళ స్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

Free Gurukul

"ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్" ద్వారా విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందించే సేవా కార్యక్రమంలో బాగంగా ఈ పుస్తకాన్ని భారత ప్రభుత్వపు వెబ్ సైట్( డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా) నుంచి సేకరించి అందిస్తున్నాము. ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము.

సాయి రామ్ వారి సేవల విస్తరణలో బాగంగా ఈ ఫౌండేషన్ స్థాపించబడినది. ఈ స్వచ్ఛంద సంస్థ ద్వారానే అన్ని సేవలు అందించబడును. ఇటువంటి పుస్తకాలు మీరు వ్రాసినట్లయితే (లేక) సేకరిస్తే మాకు తెలియచేయండి. మేము ప్రతి విద్యార్ధికి ఉచితంగా అందేలా చేస్తాము, తద్వారా ఉన్నత విలువలు, నైపుణ్యాలు కలిగిన విద్యార్థులను మన దేశానికి అందించవచ్చు. మాతో కలిసి నవ భారత నిర్మాణ కార్యక్రమంలో పనిచేయుటకు, భాగస్వామ్యం అగుటకు ఆసక్తి ఉంటే సంప్రదించగలరు.

ఈ గ్రంథాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in
2) ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ వెబ్ సైట్ : www.freegurukul.org
3) సాయి రామ్ వెబ్ సైట్ : https://sites.google.com/site/sairealattitudemanagement
4) మొబైల్ ఆప్: Free Gurukul

గమనిక: భక్తి,జ్ఞాన,ధర్మ ప్రచారార్ధం ఉచితంగా eBook రూపంలో భారత ప్రభుత్వపు డిజిటల్ లైబ్రరీ సహాయంతో ఇవ్వడం జరిగింది. ఇది లాభార్జన దృష్టిలేని ఉచిత సేవ. ఈ సేవలో అంతర్జాలంలోని(ఇంటర్నెట్) లైసెన్సు / కాపీరైటు అభ్యంతరాలు లేనివి అనుకొన్న పుస్తకాలను గ్రహించటం జరిగినది. అనుకోకుండా ఏవైనా అభ్యంతరకరమైనవి ఉన్నచో మాకు తెలుప మనవి, వాటిని తొలగించగలము అని మనవి చేసుకొంటున్నాము.

Website: www.freegurukul.org Mobile App: Free Gurukul email: support@freegurukul.org
Facebook: www.facebook.com/freegurukul Help Line / WhatsApp: 904 202 0123

" మన లక్ష్యం: విలువలు, నైపుణ్యాలతో కూడిన విద్య అనేది ఉచితంగా + సులభంగా + ఆకర్షణీయంగా + నాణ్యతతో కూడి అందరికి అందించబడాలి "

ఉచిత గురుకుల విద్య ఫౌండేషన్ – Free Gurukul Education Foundation

సర్వం పరమాత్మ పాద సమర్పణమస్తు

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



# అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

# ఎంకి పాటలు

రచన:

నండూరి వెంకటసుబ్బారావు
బి.ఎ., బి.ఎ.

సాయిరాం పబ్లికేషన్స్
సరూర్ నగర్, హైదరాబాదు-35.

# ఒకటి రెండు మాటలు

శ్లో॥ యదిసంతి గుణాశ్లాఘ్యాః వికసంత్యేవతే స్వయమ్.
నహి కస్తూరి కామోదః శపథేన నివార్యతే.

అని యొకానొక మహాకవి చెప్పినట్టులు, మృదుమధుర రసార్ద్రములయి, సహజ కోమలములును భావనామాత్ర సంవేద్యములు నైనకవి కుమారుల కవితా కల్ప ప్రసూనములందలి పరిమళ ఆహారులుస్వయముఁగ దమంత తామే సమస్త దిగంతములను సయితము వ్యాపించి, విశ్వవ్యాప్తములును విబుధజన శ్లాఘ్యములునై విలసిల్లుచుండగా; నందలి గుణ విశేషములను సహృదయుల సన్నిధి నెఱు పరచుటకై నావంటి పరిమిత ప్రజ్ఞుని పరిచయ వాక్యము లంతగా నవసరములు కావని తలంచుచున్నాను ఏల యందురా? మందార ప్రసూనములలోని మకరంద మాధుర్యమును గ్రోలి సొక్కుటకు మిళిందకుమారునికి ఎవ్వరు పరిచయమును గలిగించిరి? మలయ చందన మందలి శైత్య సౌరభ్యముల కొఱకద్దియై వానిని లోకము సందెల్ల యెడలనింపదిరిన దక్షిణా నిలాంకురముకరే సుధీవరుని పరిచయ వాక్యములు ఉద్దీపనమును గలిగించినవి? అట్లే ప్రస్తుతము ప్రకటితములై భావుకలోకము సన్నిధిని అర్పింపబోవుచున్న యీ ఎంకిపాట అనెడి ప్రేమపూరితము లగు కవితా కల్ప ప్రసూనముల విషయమునందు గూడనని మనవి అయినను ప్రస్తుత మాంధ్రలోకమునందు తక్కినయన్ని యలవాటులతోఁ బాటు, ఎంతటి తేనెవాకల నూరించు సరసకావ్యమున కైనను ఏవో ఒకటి రెండు మాటలు పీఠికా కర్తుని గ్రుచ్చవలసియుండుట యాచారమైపోవుట చేత! నందులకు విధేయులమై ఒకటి రెండు మాటలను యిచ్చట మనవి చేయ సాహసించితిమేగాని ప్రజ్ఞాపారవశ్యమునుబట్టి మాత్రం కాదు.

ఎంకిపాటలు ఈ ఇరువదవ శతాబ్దిని మన యీ ఆంధ్రవాఙ్మయ కల్ప శాఖికను ప్రసరించిన సర్వాంగ పరిపూర్ణ పరిణతి విలసితంబులగు

దివ్య ప్రసూనరాజములుగాని, పూవదెడంగు లుపచరించు పసపు మొగ్గలు కావు. బ్రహ్మానంద సహోదర మనియు, నసజ్ఞానస గోచరమనియును, నిర్వచించు రసస్వరూపమును-పండితులకు సైతము రూపింప శక్యముగాని రసస్వరూపమును, భావనాశక్తి గల ప్రతివారికి గోచరమగునట్లు మూర్తీభ వింప జేసిన అమృతఘుటికలుగాని అన్యములు కావు. దివ్యతాపూర్ణములగు భావనాసీమలందు ప్రయత్న విశేషమున ప్రోది సేయఁబడిన ప్రాభవ సంపదల చెన్నలరారు పుష్పరాజములు కాని, అంతంత మాత్రపు అరవీరు లెన్నటికిని గావు. ఆంధ్ర సరస్వతీ పాదపీఠికా యందు-భక్తి వారితమగు నభినివేశముతో-ప్రేమపూరితములగు భావసలతో - సహజములగు ఛందములు చందములు——ముద్దుముచ్చటలతోఁదీర్చి కూర్చి సమర్పించిన దివ్య మహిమా సమన్వితములగు కంఠహారముల కూటువులుగాని, ఏదోపదాడంబ ములలో అందతుకులతో నేర్పరుపబడినవి మాత్రముకావు. ఇంత యేల?- ప్రియ పాఠకులు ఈ పూజా కుసుమములలోనే యొకదానిని చిత్తగించినను ఈ నా మాటలు అతిశయోక్తులు ఎంతమాత్రము కావని యెరుంగగల్గుటయే గాక అనంతములు ననుభవైక వేద్యములు నగు రసరామణీయ కతలను, ఆనంద మకరంద లలితములై దివ్యసౌరభ సురభితములై చిత్రవిచిత్ర వృత్త విలాస భాసురములై యొప్పు కవితా విలాసములను చిత్తగించి ఆనందింపగలగుచురనుట నిక్కము.

మన ఆంధ్ర సారస్వతోద్యానవాటికలయం దింతవఱకు చాలవఱ కును ప్రౌఢ ప్రబంధ రీతులతోను, జటిల ప్రబంధములతోను, ఘనము లగు వృత్త బంధురలతోను విలసిల్లి రసమహితములై యొప్పు ఉన్నత వృషరాజము లెన్నిన్నియో వివిధ రూపములలోఁ ప్రోదిసేయబడిన వను టయు, అయ్యవి యన్నియును యథాశక్తి సౌరభపూర్ణములగు కుసుమ ఫలాదికమును ప్రసవించుచునే యున్న వనుటయును కూడ సత్యేతరము కాదు. కాని పండిత పామర సాధారణముగా జనసామాన్యము ఆస్వాదించి తనిసి తమంత తాము గానము చేసి ధన్యతనందగాంచుట కనువగురీతిని—— లాలిత్య సౌకుమార్య సౌందర్య సౌరభ్యములను వెదజల్లు మంజులములుగల

పూవుఁబొద లంతగా ప్రోదిసేయబడి యుండలేదు. అట్టి లోపమును తీర్చుటకై ఆధునిక యుగమునందలి కలితోద్యాన పాలకులగు కవికుమారులు పెక్కురు నడుములు గట్టి రాత్రిందినములు పరిశ్రమ చేసి ఆ పూఁబొదలను దిద్ది తీర్చి అపూర్వములగు నందములతో నలంకరించి-ఏ మాత్రము కూడ వన్నెయును వాసియును కొఱవడనీయకుండ విలసిల్ల జేసి సార్వజనీనత నొనగూర్చుచున్నారు. వీరి యుద్యమమును బుద్ధమును సమృద్ధమునై యలరాఁగల సూచనలు గన్పించుట మిగుల ప్రశంస్యము.

ఈ విధంగా ప్రస్తుత కాలమున మరయాంధ్ర సారస్వతోద్యానవు సార్వజనీన శోభాభివృద్ధికై పాటుపడుచున్న తరుణ కవికుమారులలో శ్రీయుతులు నండూరి వెంకట సుబ్బారావు పంతులు (బి. ఏ,) గారును నొక్కరు వీరు తక్కిన కవి ప్రపంచమువలెకాక తను శుశ్రూషాంజలులను భిన్నమార్గముల నాంధ్ర వాగ్దేవి సన్నిధి నలంకరించుచున్నారు. సుబ్బారావు గారు ఆంధ్రజాతికి సహజములై—శ్రావ్యములై—సొంపునింపగలమృదు మధుర గేయములలో అందునను నేడు వాడుకలో - వ్యవహారములోనున్న జీవద్భాషలో ఎంకి - నాయుడుబావల దాంపత్య పూతములును భావోన్నతములును ముగ్ధముగ్ధములును అగు ప్రణయ గాథలను గానము చేయుచున్నారు నిజముగా ఎంకి - నాయుడుబావలనే నాయకులున్నారో, లేక వారు కవి కపోల కల్పితులో చెప్పజాలకున్నను—ఎంకి పాటలను వినునప్పుడు మాత్రము, శ్రోతలు-తన్మయతను ంది తమతమ భావనావీధులలో—రసమయమూర్తులగు ఎంకి-నాయుడుబావలను తప్పక గాంచగల్గుదురు. ఒక్క కాంచుట మాత్రమేనా?-కాంచి తా మనుభవించిన ఆయానందమును మఱల నా గీతములతోనే అనువాదరూపమున వెల్లడింపని సహృదయ శిరోమణి యుండుటయుగూడ గానము ఎంకి పాటలయందింతటి మహాత్మ్యము గలుగుటకు తజ్జనికులగు వెంకటసుబ్బారావు పంతులుగారి రసానుభవ వ్యగ్రమగు హృదయ పరిణామపేశలతయును, లోకజ్ఞతయును ముఖ్యము లగు కారణములని నాకు గల నమ్మకము.

తత్త్వాన్వేషణముఁ జేసినచో మనవాఙ్మయము నందలి గేయవిభాగము కూడ నిదివఱకే చక్కఁగ దిద్ది తీర్చబడినది. మహాకవిశిరోమణులనందగిన క్షేత్రయ్య కవి, రామదాసు వరదరాజు, తాడంకివారు, ఏగంటివారు మున్నగు గేయకవులు-తమ తమ గంగాసదృగ్ధారలుగల వాగ్ధారలతో—ప్రేమ—భక్తి—తత్త్వముల నమృతంపువాహినులఁ బ్రవహింపజేసి ధన్యతం గాంచియే యున్నారు. అమృతంపు రసవాహినులఁ బారించి వారు ప్రోదిచేసిన ప్రణయవల్లికలు నాంధ్రహృదయసీమల నల్లిబిల్లిగ నల్లుకొనిపూచి ఫలించి తత్సౌరభములచే నిప్పటికిని మన కుల్లాసము గల్పించి శాశ్వతత్వము నందించుచునే యున్నవి. కాని వారు ప్రోదిచేసిన ప్రణయవల్లికా ప్రసూనములు మన ఎంకి-నాయుడు బావల ప్రణయవల్లికలవలె విశుద్ధ ప్రేమభరితములైనట్టివి గాక భక్తి తత్త్వాద్యన్యానంతరజాతులతో సమ్మిశ్రవణమునుగాంచి నట్టివి. మరియు వారు సేకరించిన ప్రసూన రాజములు సౌరభములు అద్వితీయమగు దార్శనిక విభవముగల యే కొలదిమంది ప్రజ్ఞావిదులకో గాని తక్కిన సాధారణ జనమునకు పూర్ణముగా నాస్వాదింప వీలుపడనట్టివి. ప్రస్తుతము మన వేంకటసుబ్బారావుగారు సేకరించినఎంకి-నాయుడుబావల ప్రణయపూరితములగు నీ పాటలన్నచో పండిత పామర సాధారణముగా—నెల్లవారికిని—యే మాత్రపు భావనాశక్తి యున్నను, అందుకొనుటకు, ఆనందించి తవిసి రమింప చేయుటకును వీలైనట్టివి నిక్కమగు ప్రేయయును, దాంపత్య భావమును, ధర్మపరతమును యెట్టి యాదర్శములను కలిగియుండునోయను విషయమును ఈ పాటలంతతేటతెల్లముగా....సాధారణ జనమున కంతటికినితెల్ప గల గేయము లివి తప్పమనలో నితరములు లేవనుట సత్యదూరము కాదు.

సుబ్బారావు పంతులుగారు గానము చేసిన ఈ పాటలలో భావము కంటెను ముందుగ భాషయును, భాష కంటెను మున్ముందుగ భావమును, సహామహమికతో బర్వు రెత్తుచుండెను. ఏ యొక్క స్థలములైనను వీని గమనమునందు యే మాత్రమునైనను కుంటుపడినదేమో యని యెంతగ వెదికినను మచ్చుకైనను నాకు అట్టిది యిందు కావని

చ్చుటలేదు. వీరు గేయములందు కూర్చిన పదములు గాని పదార్థములు గాని కొందరు కవితలలోవలె ప్రయత్న విశేషమున నేర్చి తెచ్చి కూర్చిన వెంత మాత్రమునుగాక ప్రతి నిత్యమును మన కన్నుల యెదుట క్షణ క్షణమును గోచరించుచున్నవే యగుట యెన్న దగ్గ ప్రధానమగు విశేషము. వాని నీ కవి కుమారుడు గేయరూపమున గూర్చి సహృదయలోకము సన్నిధిని ప్రదర్శించునప్పుడు మాత్రము-ఎట్టి వారికైనను "ఔరౌరా" యని యనిపించు నంతటి మహోజ్జ్వలత వీనియందు విలసిల్లి-తత్పరిభావమున శ్రోతల హృదయసీమలు ఒక్కమాటుగా మిరుమిట్లు గొలుపుటయును కలుగుచున్నది. భావసాధనులగు ఘనుల కవితలయందింతంతటి శక్తి సామర్థ్యము లున్నవి గనుకనే మన పూర్వీకులు :

శ్లో॥ త ఏవ పదవిన్యాసాః తా ఏ వార్థవిభూతయః!
తథాపి నవ్యంభవతి కావ్యం గ్రథనకౌశలాత్-

అని కవి సృష్టిని ఆనంద సంసూచకములగు శిరఃకంపనములతో గౌరవించియున్నారు. ఇట్టి ప్రశంసాత్మకములగు శక్తిసామర్థ్యములనలవరచు కొనిన కవికుమారుడు, మన యాంధ్ర వాఙ్మయమునం బొడచూపుటయును-నందునను మనమున్న యీ యిరువదవ శతాబ్దిని-మన కన్నుల ఎదుట మన కవితామతల్లిని యీ విధములగు దివ్యప్రసూనముల నర్పించి మనల నానంద సాగరమున నోలలాడించుటయును చూడగలిగిన మనుబోటుల జీవితములు ధన్యములు, ధన్యతమములును-అని యనుటలో నావంతయును సందియము లేదు.

మొత్తంమీద నింతవరకు నీ కవిగానము చేసిన యీ ప్రణయ పూతములగు గేయములు ముప్పదియైదు వరకును గలవు. క్రమవికాసమును భావ పరిణతియు నుగల ఈ కవితా ప్రసూనగుచ్ఛములో ★8-26-31 సంఖ్యగల పాటలు- (అనగా మాయదారి తమ్ముడు, సాటేలా, పడవ-అను శీర్షికలు గల పాటలు) కేవలమును ఎంకి యొక్క ప్రణయ గాథలకు

---

★ ఆర్య సంప్రదాయము చొప్పున 32 మణుగుల హారము గుత్తం అనబడును. గుత్సమను మాటయే గుచ్ఛమన్న పేరుతో వ్యవహారమున

మాత్రమే సంధించినవికావు. కాని అంతయో యింతయో యెంతయో ఎంక ప్రస్తావనకు అందును చోటులేకపోలేదు. కనుకనే కవిగారు వానిని కూడ నిందు పొందుపరచి యుందురు. కాని మన మామూడుఁ పాటలకు పరిగణ మునందు దుపేక్షించితిమేని (ఉపేక్షించుటకు మతొక బలవత్తరమైన కారణము కూడ కలదు. దానిని ముందు నిరూపింతును.) ఈ పాటలకు మనము గుచ్ఛమన్న పేరును వాడుటకెట్టి యభ్యంతరమునులేదు. శ్రీసుబ్బా రావు పంతులుగారి రచన లగు నీ గేయములోనే యొక దానిని పరీక్షించి నను మూడుఁనాల్గు చరణములకన్న నాకృతియందు గ్రంథ బాహుళ్యము ఎక్కువగా గోచరింపదు. కాని వానియందే దాని యందలి భావ సంపదను వివరింప వలసి వచ్చినను సంపూర్తిగా వివరించుటకు నలువది పేజీలకుఁ దక్కువగ పట్టనేపట్టదు. ఇది భావుకు లెరింగిన యంశమే కదా?

సాధారణముగా నుపోద్ఘాత రచయితలగు వారికి ప్రస్తుతమగుచున్న యంశమును సాకల్యముగ చర్చించే గుణదోష విచారణ సేవ చేయవలసి యుండుట మిగుల ముఖ్యమని నే నెరుంగకపోలేదు. కాని అల్పావకాశము గల ఈ ప్రదేశమున నద్దానిని నిర్వహించుట దశ్శక్యము, కావున మఱొక మాఱు దీర్ఘముగా విమర్శింపఁ దలంపుగల నే ఏ విషయము నింతతో ముగించుచు భావనాథనుడగు నీ కవికుమారుని ప్రయత్నములు సఫలములు గునట్లును ఇట్టి వీరికి ఆయురారోగ్యైశ్వర్యాది విభవముల నొసంగి, ఇతోధి కముగ నాంధ్రవాగ్దేవికి సేవాంజలులు నర్పింపజేయునట్లును అనుగ్ర హించుటకై ఆ పరాత్పరుని వేలకొలది ప్రణామములచేత నిరంతరము నర్థించుచున్నాను.

| | |
|---|---|
| చెన్నపురి<br>క్రోధనభాద్రపదశుద్ధ<br>సప్తమిః బుధవారం<br>1925 | పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి |

నున్నదని నా తలపు. కావుననే నేను నిచ్చట హారభేదమును తెలుపు సంద ర్భమున గుత్స శబ్దమునకు పర్యాయముగా గుచ్ఛమను పదమును వాడితిని (పం. ఆ శా.)

# పీ ఠి క

ఈ పాటలు నేను మద్రాసులో క్రైస్తవ కళాశాలలో పట్ట పరీక్షకు చదువుకునే దినాలలో (1917-1918) వ్రాయ మొదలెట్టినాను. అప్పుడు నా అదృష్టంవల్ల మ.రా.శ్రీ అధికార్ల సూర్యనారాయణరావుగారి స్నేహ భాగ్యం లభించడం, ఆయనతో కలిసి వాసం చేయటం కలిగింది. నన్నింతకు మునుపే సారస్వత విషయాల్లో అంతో యింతో తరిఫీదు చేయుచున్న మా బసవరాజు అప్పారావు కూడా అక్కడే వుండేవాడు. వారితో ముచ్చట్లకు మ.రా.శ్రీ పాటిబండ్ల అప్పారావుగారును వచ్చుట మామూలు.

వారందరు ఎవరి రచనల గురించి వారు సొంపుగా మాట్లాడు కొంటుంటే నే నొక ప్రక్క కూర్చుని విస్తుపోయి వినటం రివాజు.

ఒకనాడు కాలేజీనుండి ట్రాంబండిలో వస్తుండగా, గొంతులో సన్నని రాగం బయలుదేరింది. దానిని నాలో నేను పాడుకోవాలని సాహిత్యం జ్ఞాపకం చేసుకోబోయాను. ఎప్పుడో విన్న పదంలాగున "గుండెగొంతుక లోన కొట్లాడతాది" అన్న పల్లవి వచ్చింది. అదే మననం చేసుకోగా చేసుకోగా యిల్లు చేరేసరికి నేను వ్రాసిన మొదటిపాట తేలింది.

మా "జానకి పతికిన్నీ, అప్పారావుకున్నూ ఆ పాట గద్గదితో విని పించాను. "సెభాష్" వ్రాయమన్నాడు జానకీపతి "నీషు నిత్యం వాడేభాష కాదిది. యీ భాష సాయమున సత్యాన్వేషణ చేయలే"వన్నాడు మా బసవ రాజు అప్పారావు.

ఏ సమయమున-వెన్ను చరిచాడో, సూర్యనారాయణ! అప్పటి నుండియు "యెంకిని" కవితా రీతిని స్మరించుట నిముషమైనా మానలేదు. ఆతడును అంతకంతకు తన అభిప్రాయమును బలపర్చుకున్నాడు. మా అప్పారావు రాను రాను తన అభిప్రాయం మార్చుకొని ఇటీవల అతను వల్లె అనుకున్నాడు.

పాటలు అప్రయత్నంగా వచ్చేటట్లు ప్రసాదించిన యెంకికి కృతజ్ఞుడనా? ప్రోత్సాహముచేసి వీపు తట్టిన అధికార్ల వారికి 50 కవిత్వ కళా

రహస్యాలు తెలియజెప్పిన మా బసవరాజు అప్పారాయనికా: ముప్పెర కును.

ఇంకను సహృదయులెందరో చాలాకాలంనుంచీ నన్ను హెచ్చరిస్తు న్నారు. అందులో "యెంకి" పాటలు పదిమందికి వినిపించిన వారు దేశో ద్ధారక శ్రీయుత కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు. ఆంధ్రపత్రికలో నేమి, భారతిలోనేమి ఆ పాటలకు తగిన తావొసంగి, యీ పుస్తకం నను అచ్చులో యెంతో అభిమానంచూపి, రెండు మాసములు ఈ పుస్తకమును తమ మూడు పత్రికలలోనూ ఉచితముగా అడ్వర్టైజ్ చేయునట్లు ఆర్డరు దయచేసినారు. వారికెంతో కృతజ్ఞుడను.

"సాహితీ" మా పత్రికే అనసూయ. జనరంజని, జ్యోతి, సుజన రంజనీ, పత్రికాధిపతులును నాకెంతో గౌరవ మొసంగినారు. శారద యు అట్లే. వారూ తెలుగుతల్లి యొక్క నిజస్వరూపం చూడవలెనని, ఉవ్వి ళ్ళూరు చున్నవారే! తెలుగుపస, తెలుగునుడి, తెలుగునాదం, తెలుగు రుచి తెలిసికొని మానవజాతి సాంప్రదాయాలలోగల సొగసు, జీవనమూ, పది మంది కిన్నీ మనసు లెక్కించవలెనని కంకణము కట్టుకొని కృషిచేస్తున్న వారే. వారందరికీ నా నమస్కృతులు.

ప్రభువులలో మా ప్రభువులును, కవులూ, రసికులూ, అయిన శ్రీశ్రీశ్రీ రాజా వేంకటాద్రి అప్పారావు బహద్దూరుగారు యీ పాటలు విని ఆనందించేవారు ఆ మహారాజు నాకెన్నో విధాల మేలుచేసినారు. వారివంశ మాచంద్రార్కమూ నిలుచుగాక యని పరమేశ్వరుని ప్రార్థిస్తున్నాను. పాటలలో సగంపైగా నూజీవీటిలో శ్రీవారి సన్నిధినే వ్రాశాను.

మా అభినవాంధ్రకవి మిత్రమండలి వారందరును నా ప్రాణ మిత్రులు. మా ప్రెసిడెంటుగారు శ్రీయుత కోలవెన్ను రామకోటేశ్వర రావు గారి ద్వారా వారి దయకు బదులు నా వందనము లర్పిస్తున్నాను.

ఇందులో చిత్రపటములు మా అడివి బాపిరాజుగారు వ్రాసినవి. ఆయన చిత్రములలోని మహోన్నత భావాలకు నా యెంకి పాటలే కారణ మైతే ధన్యుడను!

మద్రాసు ఆంధ్రపండిత మండలివారు నన్ను ప్రత్యేకంగా ఆహ్వానించి గౌరవించారు అప్పటినుంచీ పండితులంటే భయంపోయి, భక్తే మిగిలింది. వారికి నా నమస్సులు.

కావ్యవ్యాకరణ తీర్థులు బ్రహ్మశ్రీ పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిలవారికి మా యెంకి పేరుచెపితేనే యెంతో ఆపేక్ష! పాటలంటే ప్రాణమె! పండితులయిన్నీ "యెమో, చదువురాని వారి పాట" అని తోసెయ్యరు. యెంకిపై పదిమంది హృదయాల్లో భక్తి కలిగించింది. వారున్నూ. బ్రహ్మశ్రీ పొక్కులూరి లక్ష్మీనారాయణగారున్నూ వారిరువు రికి నా నమస్కారాలు.

తెలుగుదేశంలో పేరొందిన మేటిగాయకులు మ॥ రా॥ ఈ విద్వాన్ ఫాదపల్లి రామకృష్ణయ్యగారు ఎంతో శ్రమపడి శ్రద్ధతో యీ పాటలకు స్వరం చేశారు. వారికి నా నమస్కారాలు అదే నేను పాడేవిధము.

తర్కవ్యాకరణ శాస్త్రవేత్తలగు బ్రహ్మశ్రీ గంటి సూర్యనారాయణ శాస్త్రిలుగారు తమంతతామైకోరి ఈ పాటలు చక్కగా అచ్చువేయించి నందుకు వారికి చుమపరలతోపాటు నేను కృతజ్ఞుడను.

ఈ కృతి సర్పించినది నా పెత్తల్లి కుమారునకు, నా తండ్రి నాకు నాలుగై దేండ్లున్నప్పుడు, కాలంచేస్తే, అప్పటినుండి యిప్పటివరకూ మా కంవరకు అతడే పట్టుకొమ్మ. "చంద్రునికొక్క నూలిపోగ"న్నట్లు అతనికి కృతి సమర్పిస్తున్నాను.

మద్రాసు
29-8-5

నండూరి వెంకటసుబ్బారావు

# కొత్త పాటలకు పీఠిక

ఎంకి పాటల ప్రథమ ముద్రణమయిన్నీ ఆ ప్రతులు నిండుకొనిన్నీ కూడా చాలాకాలం గడిచింది. ఈ క్రొత్త పాటలతోపాటు యెంకి పాటలు పునర్ముద్రణను చేయదలచి ఎప్పటికప్పుడేవో ఆటంకముల మూలాన ఆలస్యం జరిగింది.

నేను 1926లో న్యాయవాదవృత్తిలో చేరేటప్పుడే మిత్రులు "Law కున్నా కవిత్వానికిన్నీ సగమెరుకసుమీ! అన్నారు. ఎంకిని నిత్యం స్మరిస్తున్నా 1948 వరకు వీనిలో సగంపాటలైనా వ్రాయలేకపోయినాను. 1948 శ్రీ మంచాల జగన్నాధరావు (All India Redio Patna)గారి స్నేహం లభించినది. వారు నాటి నుండి సంవత్సరమునకొక సారియైన ఇటువిచ్చేసి మా యింటి విడిసి, వారి వీణాగాత్రములు మేళవించి, మనోహర గాన మొనర్చి మాటుమణిగిన నాలోని పాటను మేలుకొలపసాగిరి. వారి స్నేహ భాగ్యమబ్బిన పిమ్మటనే యీ పాటలలో సగంపైగా వ్రాయగలిగితిని. వారికెంతో కృతజ్ఞుడను.

వారు ఎంతో శ్రమకోర్చి యీ కొత్త పాటలో 40కి సరియైన (Notation) గురుతులతో స్వరాలు వ్రాసిరి. కాని అనివార్యములగు కారణములవల్ల వానినిగాని, వెనుకటి పాటలకు కీ॥శే॥ విద్వాన్ పారుపల్లి రామకృష్ణయ్యగారు వ్రాసిన స్వరాలుగాని ఈ తఫా ముద్రింపలేకున్నాను.

మిత్రులీ పాటలు "బా"ననియో "కా" దనియో వీనిని ఆంధ్రలోకం యొక్క సదరులో వుంచినాను. కీ॥ శే॥ కట్టమంచి రామలింగారెడ్డిగారు "గుణములేనిదే వారు దూషింపరేయని వానిని (ఎంకిపాటలను) చదివితి" నన్నారు. కావున "కా"దన్నవారును నా పాటలు నేటివరకైనా నిలుచుటకే తోడైనారు. వారికే ముందుగా నేనొనర్చు ప్రణామములు.

నా పాటలలో నొక చిన్నపాటకు శ్రీ భమిడిపాటి రామసోమ యాజులుగారు. (Now advocate Chodavaram Vizg Dt) ఏనాడు "భారతిలో బొమ్మలు వేసినారో నాటినుండి వీనిపై వాదోప వాదములు పెరిగి జరిగిన ప్రచార మపారం.

కీ॥ శే॥ కళాప్రపూర్ణ వేదము వెంకటరాయశాస్త్రులు వారు (Nuzvid Conference May 25) సర్ కట్టమంచి రామలింగారెడ్డిగారు Reddy Conference December 25) శ్రీ వేటూరు ప్రభాకర్ శాస్త్రిలవారు (Andhra Panditha Madras April 25) శ్రీపంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిలవారు (Introduction Yenki Songs 1 st Edition) రావుసాహెబ్, శ్రీ గిడుగు రామమూర్తిపంతులు గారు (1925

మద్రాసు) నా పాటల యెడచూపిన ఆదరణ కూడ ఆ ప్రచారానికి దోహద పడినది.

శ్రీ మల్లంపల్లి సోమశేఖర శర్మగారు ఏప్రియల్ 1925లో వీనిని ప్రప్రథమమున పండితసభ కెక్కించియు, Prof D. Appala Narasimham M. A. Lit గారు 1926 లోనూ శ్రీ బూర్గుల రామకృష్ణారావుగారు (Now Chief Minister Hyderabad) 1928 లోనూ వీనిని "భారతిలో సమర్థించియు, శ్రీ ఎం. చలపతిరావు, ఎం.ఎ. గారును (Now Editor National Herald Lucknow)మిత్రులు కోలవెన్ను రామకోటేశ్వరరావుగారును, Editor Triveni త్రివేణిలో వీనిని సానుభూతితో విమర్శించియు,మహాపండితులుకవులునగు శ్రీ వేదాల తిరువెంగళాచార్యులుగారు తమ ఆంధ్రధ్వన్యాలోకంలో యీ పాటలలో నొకపాటను ఉదాహరణగా గొనియు, ఆచార్య శ్రీ గురుగంటి సీతారామ భట్టారకులు తమ "నవ్య సాహిత్యవీధు"లలో "ఎంకి"కి కూడ తావొసగియు, మా బెల్లకొండ రాఘవగారు ఒక్కొక్క పాటనే నిండు ప్రేమతో విమర్శించుచు పెక్కు వ్యాసములు వ్రాసియు, నా గురుతుల్యులు, శ్రీ ప్రొఫెసర్ విస్సా అప్పారావుగారు (31-5-52) ఎంకిపాటలకును గేయ ప్రపంచంలో ఒక స్థానమిడియు "బుచ్చిబాబు" మిత్రుడు రుక్మిణీనాథుడు, శ్రీ రజనీగార్లు వీటి చుట్టును నాటికలల్లియు. కీ॥శే॥ అడివి బాపిరాజువంటి చిత్రకారులు వీనిని చిత్రించియు, సంగీతకళానిధి ప్రొ॥ ద్వారం వెంకటస్వామినాయుడు గారివంటి మహా విద్వాంసులు వీనినాదరించియు, శ్రీ ఎమ్. చలపతిరావు గారివంటి ఆంగ్లభాషా పండితులు వీనినాంగ్లమున ననువదించియు, శ్రీ నటరాజు రామకృష్ణగారివంటి నాట్యాభినయవేత్తలు వీని నభినయించియు, కవిసామ్రాట్టు శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారు తమ సుప్రసిద్ధ నవలలో వీనిని దయతో పేర్కొనియు, సోదరుడు కృష్ణశాస్త్రి వీనిని గురించి పలుతావుల నభిమానముతో పలికియు, వీనిని పెక్కు సభలలో పాడియు, రసికులు శ్రీ గుడిపాటి వెంకటచలంగారు వీనిని నిండు మనసుతో "Muse" చేసియు, శ్రీ "శ్రీశ్రీ"గారు స్వతంత్రలో వీనిలోని వెలుగులు

చూపియు, మా సాహితీసమితి సభాపతి శ్రీ శివశంకర స్వామీజీ వీనికి దీర్ఘాయువగునట్లాశీర్వదించియు, "ఎంకి" పాటలనుండి నా దృష్టి మరల కుండ చేసిరి. ఈ కొత్తపాటలు వ్రాయుటకు వారందరి అంతః కరణ నాకు సాయమిడియుండును. ఈ నా ముసలిదశలో నా పాటల మననం ఒక యెత్తు. వారల ప్రేమవాక్కుల మననం ఒక యెత్తుగా కాలం గడుపు చున్నాను. అదే నా కృతజ్ఞత.

ఆల్ ఇండియా రేడియో మద్రాసు, విజయవాడ, హైదరాబాదు నిల యముల వారు నా పాటలు నాకే చిత్రచిత్రగతుల నిత్యం వినిపిస్తున్నారు.

ఈ కొత్తపాటలు భాషతోనూ నిర్మాణంలోనూ పూర్వపు పాటల పంథానుండి వైదొలగినవన్నారు. అందుకు సోదరుడు కృష్ణశాస్త్రి 8-5-53న మద్రాసు కల్చరల్ క్లబ్‌లోనూ, కృష్ణాపత్రికా సంపాదకులు గడిచిన రావు సాహెబ్ గిడుగు రామమూర్తిగారి వర్ధంతి సంచికలోనూ సమాధానిమిడిరి. మార్పుగుణమున కాయోనా దోషమున కాయోనా అను విషయము సహృ దయలోకమే నిర్ణయించాలి. ఏ యెడను మార్పు సహజం.

ఈ కొత్తపాటల అంకితం నా "రవల వెలుగులు" పాటలో తల తడుముకొని తప్పిపట్టిన అద్భుతమూర్తికీ, ఆ మూర్తికి నా కవిత్వ జీవితా దర్శములయెడ నీరస భావము తప్ప మరోభావమునకు తావులేదని యెరిం గియు నా భక్తిచేయ వేరు పూజాద్రవ్యములేమి? వీనినే అర్పించుచున్నాను.

ఏ లూ రు — నండూరి వెంకట సుబ్బారావు.

3-8-52 — గ్రంథకర్త.

# ముద్దుల నా యెంకి

గుండె గొంతుకలోన కొట్లాడుతాదీ
కూకుండ నీదురా కూసింత సేపు!

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

నాకాసి సూస్తాది నవ్వు నవ్విస్తాది,
యెల్లి మాటాడిస్తె యిసిరికొడతాదీ!
గుండె గొంతుకలోన కొట్లాడుతాదీ॥

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

కన్ను గిలిగిస్తాది వన్ను బులిపిస్తాది,
దగ్గరగ కూకుంటే అగ్గిసూస్తాదీ!

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

యీపుండమంటాది యిలు మారిపోతాది,
యిసిగించి యిసిగించి వుసురోసుకుండి!
గుండె గొంతుకలోన కొట్లాడతాదీ॥

. . . . . . . . . . . . . . . . . . . . . . . . .

మందో మాకో యెట్టి మరిగించినాదీ,
వల్లకుందామంటే పాణ మాగదురా!
గుండె గొంతుకలోన కొట్లాడతాదీ॥

. . . . . . . . . . . . . . . . . . . . . . . . . . . .

# వొనలచ్చిమి

జాము రేతిరి యేళ జడుపు గిడుపూ మాని
సెట్టు పుట్టా దాటి సేనులో నేనుంటె

మెల్లంగా వస్తాది నా యెంకి!
సల్లంగా వస్తాది నా యెంకి!

పచ్చని సేలోకి పండు యెన్నెల్లోన
నీలి సీరా గట్టి నీటు గొస్తావుంటే

వొయ్యార మొలికించు నా యెంకి!
వొనలచ్చి మనిపించు నా యెంకి!

యెంకి వస్తాదాని యెదురుసూగా నే బోయి
గట్టుమీదా దాని కంటి కాపడగానె

కాలు తడపాటేయు నా యెంకి!
తరిగి నిరౌతాది నా యెంకి!

మాటలన్నీ సెప్పి మంచెకిందా వెల్లి
గోనెపట్టా యేసి గొంగడీ పైనేసి

కులాస గుంటాది నా యెంకి!
తలుకు సూపెడతాది నా యెంకి!

యేతా మెత్తేకాడ యెదురూగ సూకుండి——
మల్లీ యెప్పటల్లే తెల్లారబోకుంటె——

సెందురుణ్ణి తిట్టు నా యెంకి!
సూరియుణ్ణి తిట్టు నా యెంకి!

# యెంకి ముచ్చట్లు

యెన్నాని సెప్పేది యెంకి ముచ్చట్లు!
యేటి సెప్పేది నా యెంకి ముచ్చట్లు?

దొడ్డితోవకల్లె తొంగి సూడంగానె
తోటకాడే వుండు త్వరగొస్తనంటాది॥

యెన్నాని సెప్పేది......

యెంకి రాలేదని యేటో సూత్తావుంటె
యెనకాలగా వచ్చి యెవురనో రంటాది?

యెన్నాని సెప్పేది......

"సిట్టి సేబా" సాని సిట్టూర వేత్తుంటె
మాటా యినబడనట్టు మరియేదో సెబుతాది॥

యెన్నాని సెప్పేది......

"కోడి కూసేసరికి కొంపకెల్లాలి" నీ
కోసరమె సెపుతాను కోపమొద్దంటాది॥

యెన్నాని సెప్పేది......

"యెంతసేపున్నాను యిడిసి పెట్టలేవు
తగువోళ్ళలో మనకు తలవంపు" లంటాది॥

యెన్నాని సెప్పేది......

యెన వెనక సూత్తానె యెల్లుతా వుంటాది,
యెన్నాని సెప్పేది యెంకి ముచ్చట్లు!
యేటి సెప్పేది నా యెంకి ముచ్చట్లు?

# యెంకితో తిరపతి

యెంకీ, నాతోటి రాయే!
మన
వెంకటేశరుణ్ని యెల్లి సూసొద్దాము!

ఆవుల్ని దూడలిల్ని
అత్తోరి కాడుంచి,
మూటముల్లీ గట్టి,
ముసిలోళ్ళతో సెప్పి,
యెంకీ, నా తోటి రాయే...

ఆసామి మీ దేటో
వూసు లాడుకొంటు,
కొండ మెట్లన్ని నీ
కొంగట్టు తెక్కాలి,
యెంకీ, నాతోటి రాయే...

"రేతిరి పగటేల
తెప్పయ్య తెంకిని
సల్లంగ సూడ" మని
సామితో జెప్పాలి,
యెంకీ, నాతోటి రాయే...

# సత్తెకాలపు నా యెంకి

"నీతోటే వుంటాను నాయుడుబావా!
నీ మాటే యింటాను నాయుడు బావా!"
సరుకు లేమి కావాలె సంతన పిల్లా?"
"నువ్వు
మరమమిడిసి మనసియ్యి నాయుడు బావా!"
సక్కదనమున కేమిత్తు సంతన పిల్లా?"
"నువ్వు
నల్లగుండు పద్దాక నాయుడు బావా!"
యేడనే నీ కాపురమో యెల్లురుపిల్లా?"
"నీ
నీడలోనే మేడ కడతా నాయుడుబావా!"

"నీ తోటే వుంటాను నాయుడు బావా!
నీ మాటే యింటాను నాయుడు బావా!"

# దూరాన నా యెంకి

యాడుంటివే యెంకి యాడుంటివే?
వూతోరి పందిట్లో
సీతాయి యెల్తుంటే

నీ తళుకు గేపగాన
నా తల తిరిగిందోలె!

యాడుంటివే, యెంకి యాడుంటివే?
మామిడితోట కెల్లి
మంచిపండోటి గోసి

యేటోగాని, నోట్లేస్తే
యిసమై పోయిందోలె!

యాడుంటివే, యెంకి యాడుంటివే?
పొత్తేళ్ళ జొన్న సేలా
సిత్తరమై పోతాది

గుమ్మమై వోసనొస్తే
గుండెగిరి పోయెనోలె!

యాడుంటివే, ఎంకి, యాడుంటివే?

# రావొద్దె!

రావొద్దె నా పక్క రావొద్దె యెంకి!
ఆ పొద్దె మన పొత్తు లయిపోయె నెంకి,

నీ మీద పాణాలు నిలుపుకొంటా వొచ్చి!
అద్ద రేతిర్లో నె అడివంత తిరిగానె!

రావొద్దె నా పక్క రావొద్దె యెంకి
ఆ పొద్దె మన పొత్తులయిపోయె నెంకి!

గట్టెక్కి సూశాను? పుట్టెక్కి సూశానె!
కల్లకపటము లేని పిల్ల వనుకున్నా నే!

రావొద్దె నా పక్క రావొద్దె యెంకి!
ఆ పొద్దె మన పొత్తు లయిపోయె నెంకి!

యేడ నువ్వుండావొ యేశ్శన్ని యీదానె!
యేటి సేస్తుండావొ యీశ్వరుణ్ణడిగానె!

రావొద్దె నా పక్క రావొద్దె యెంకి!
ఆ పొద్దె మన పొత్తులయిపోయె నెంకి!

# మాయదారి తమ్ముడు

(కృష్ణుడు)

నా సిన్ని తమ్ముణ్ని నా కియ్యరయ్యో!
యేడుకొండలవోడ! యెంకటేశ్వరుడా!

ఇంతోళ్ళ మప్పొడు యీడ నిలుచుంటేని
నన్ను తరిమేసి మావోణ్ని దాశావంట

నా సిన్ని తమ్ముణ్ని నా కియ్యరయ్యో!
యేడుకొండలవోడ! యెంకటేశ్వరుడా!

'యీసరికి మరిదీని నే సూడతే' దాని,
యెంకి కూడా నిన్ను యేడుకోవొచ్చింది!

నా సిన్ని తమ్ముణ్ని నా కియ్యరయ్యో!
యేడుకొండలవోడ యెంకటేశ్వరుడా!

'పిల్లోణ్ని వోపాలి బేగి తెమ్మన' మాని
మాయమ్మ రేతిరి మరిమారి సెప్పింది!

నా సిన్ని తమ్ముణ్ని నా కియ్యరయ్యో!
యేడుకొండలవోడ! యెంకటేశ్వరుడా!

మా వోళ్ళు సూశాక మల్లి నీ కిస్తాను!
నా సిన్ని తమ్ముణ్ని నా కియ్యరయ్యో!
యేడుకొండలవోడ! యెంకటేశ్వరుడా!

# నా యెంకి

నన్నిడిసి పెట్టెల్లినాడే!
నా రాజు...

మొన్న తిరిగొస్తననాన్నడే!
నీలుతేబోతుంటె, నీతోడె—వొలమ్మీ!
నా యెంట యెవరోను నడిసి నట్టుంటాదె!
నన్నిడిసి పెట్టెల్లినాడే
నా రాజు...

అద్దములో సూత్తుంటె అది యేటొ సిగ్గమ్మీ!
నా యనక యెవురోను నవ్వి నట్టుంటాదె!
నన్నిడిసి పెట్టెల్లినాడే
నా రాజు...

సల్లని యెన్నెట్లో సాపేసి కూకుంటే...
ఒట్టమ్మీ—ఒల్లంత ఉలికులికిపడతాదె!
నన్నిడిసి పెట్టెల్లినాడే
నా రాజు...

నీత్తై నవోడె, నా రాతెట్ట గుంటాదో!
కళ్ళల్లో సత్తెముగ కట్టినట్టుంటాడె!
నన్నిడిసి పెట్టెల్లినాడే
నా రాజు...

మొన్న తిరిగొస్తననాన్నడే!

# నమిలి మింగిన నా యెంకి

యెంకి వొంటి పిల్ల లేదోయి లేదోయి!
యెంకి నా వొంకింక రాదోయి రాదోయి!

మెళ్ళో పూసల పేరు
తల్లో పూవుల సేరు
కళ్ళెత్తితే సాలు
కనకాబిసేకాలు

యెంకి వొంటి పిల్ల లేదోయి లేదోయి!
యెంకి నా వొంకింక రాదోయి రాదోయి!

సెక్కిట సిన్ని మచ్చ
సెపితే సాలదు లచ్చ!
వొక్క నవ్వే యేలు
వొజ్జిర మయిడూరాలు!

యెంకి వొంటి పిల్ల లేదోయి లేదోయి!
యెంకి నా వొంకింక రాదోయి రాదోయి!

పదమూ పాడిందంటె
పాపాలు పోవాల
కతలూ సెప్పిందంటె
కలకాల ముండాల!

యెంకి వొంటి పిల్ల లేదోయి లేదోయి!
యెంకి నా వొంకింక రాదోయి రాదోయి!

తోటంతా సీకట్లె
దొడ్డీ సీకటిమయమె!
కూటి కెళితే గుండె గుబగుబమంటా బయిమె!

యెంకివొంటి పిల్ల లేదోయి లేదోయి!
యెంకి నా వొంకింక రాదోయి రాదోయి!

రాసోరింటికైన
రంగు తెచ్చే పిల్ల!
నా సొమ్ము—నా గుండె
నమిలి మింగిన పిల్ల!

యెంకి వొంటి పిల్ల లేదోయి లేదోయి!
యెంకి నా వొంకింత రాదోయి రాదోయి!

# కలిగ్గుండెల నా యెంకి

నీ పెళ్లిపోయినావంటే
పచ్చినై
నేనెటో కొట్లాడుతుంటే
యిరుగమ్మలక్కలతో నీవా
నా యెంకి,

యెకసెక్కె మాడుతున్నావా!
నిన్ను రచ్చించమంటానే
పద్దాక,
యెన్నొ దణ్ణాలు పెట్టినే!
వొన్నె సీరలుగట్టి నీవా
నా యెంకి,

వోసుగా తిరుగుతున్నావా!
పొద్దత్తమానాలు కాదె
నీవూసె,
వొద్దన్నసూ మరపురాదే!
అమ్మలక్కలతోటి నీవా
నా యెంకి,

సెమ్మ సెక్కాడుతున్నావా!

రేతిర్లో మన తోటకాడా

వొక్కొచ్చి,

నా తిప్ప లీశ్వరుడు లేడా!

సీకు సింతా లేక సీవా,

నా మొంకి,

పోతల్లె పొండుకున్నావా!

# తోట వూసం

తోట వూసంటే సికాకు
యెంకి
తోట యెల్లే దాని సోకూ!
బంతి సేమంతుల్లు
పరువంతా మాసింది
మల్లెంటు మెల్లంగ
మారుమొగ్గ మేసింది
తోట వూసంటే సికాకూ
యెంకి......

తూర్పెపు మళ్ళేటి
దుబ్బు దుర్రూ యేటి
అంటు మామిళ్ళేటి
ఆ వారసప్పళ్ళేటి!
తోట వూసంటే సికాకూ
యెంకి......

గొడ్డూ గోదా బెంగ
గొని సిక్కి పోనాయి:
గడ్డిమేటిని సూస్తె
కడుపె సెరువౌతాది!

తోట వూసంటే సితాకూ

యెంకి........

నూతికాడే సోకు
యేతాముదే సోకు;
హోయి "పాడో" యంటె
"వో" యంటు పలికేని!

తోట వూసంటే సితాకూ

యెంకి........

బలము సిదాపోయి
బడుగునై పోనాను;
కృష్ణా రామా యంటు
కూకోవాలి సొచ్చింది!

తోటవూసంటే సితాకూ

యెంకి........

# యెంకితో బద్రాద్రి

ఆడ నీ సుక్కాని యీడ నే గెడయేసి
పడవెక్కి బద్రాద్రి పోదామా!
బద్రాద్రి రాముణ్ణి సూదామా!

గోదారి గంగలో కొంగు కొంగూగట్టి
కరువుతీరా బుడక లేదామా!
సరిగెంగ తానాలు సేదామా!

కొత్త పుడతలు కట్టుకోని పెటిలోవెల్లి
'రామన్న రాముడో'-యందామా!
రామకతలే పోయి యిందామా!

సంబరము కెదురుంగ జంటగా నిలుసుండి
సామివోరికి దణ్ణ మెడదామా!
సాపసుట్టుగ నేల బడదామా!

ఈడ నీ సుక్కాని ఆడ నే గెడయేసి
పడవెక్కి మన పల్లె కెడదామా!
బద్రాద్రి రాముణ్ణి సూదామా!

# ఎత్తి సరదాలు

యెంకి వస్తాదాని
యెదురు తెన్నులు కాసి
దిగులెట్టి, తలదించి
తిరిగి సూసేతలికి——

యెంకి రావాలి నా యెదర నిలవాలి!
కులుకుతా నన్నోటా పలకరించాలి!

పిల్ల పొరుగూ రెల్లి
మల్లి రాలేదని
వోళ్లంత వుడుకెత్తి
వోక్కిలిళ్ళ వోడుకుంటే——

ఘల్లుమంటా యెంకి రాలు పెట్టాలి!
'మల్లి వొచ్చా'నంటు యెంకి నవ్వాలి!

యెంకి కోపాలొచ్చి
యే దేశమో పోయి,
కల్లోనా కాపడితె
వొళ్ళు తెలిసే తలికి

తకుటుమని యెంకి నా పక్కి రావాలి!
'నిదర రాదో' నంటు నింద నాడాలి!

# యెంకి సూపు

పదిమందిలో యెంకి
"పాట" నే పాడంగ

గోడ సాటున యెంకి గుటక లేసే యేళ
సూడాలి నా యెంకి సూపు లా యేళ!
సూడాలి నా యెంకి సోద్దె మా యేళ!

"నా పాటె పా"టంట
"నా మాటె మా"టంట
నలుగు రమ్మలు సేరి నను మెచ్చుతావుంటె,
సూడాలి నా యెంకి సూపు లా యేళ!
సూడాలి నా యెంకి సోద్దె మా యేళ!

పొరుగమ్మతో నేను
వొరస లాడే యేళ
కొలమెల్లి నే పొద్దుపోయి వచ్చే యేళ,
సూడాలి నా యెంకి సూపు లా యేళ!
సూడాలి నా యెంకి సోద్దె మా యేళ!

# ఎట్టి నా యెంకి

"యెనక జల్మములోన
        యెవరమో" నంటె
సిగ్గొచ్చి నవ్వింది
        సిలక...నా యెంకి
"ముందు మనవే జల్మ
        ముందో" యంటె!
తెల్ల తెలబోయింది
        పిల్ల...నా యెంకి!
"యెన్నాళ్ళొ మనకిలె
        ఈ సుకము" ంటే
కంట నీరెట్టింది
        జంట...నా యెంకి!

# యెంకి పయనం

పడుకుంటె నాకేటో బ్రమ పుట్టినాదీ!
కడుపులో సెయ్యేసి కదిపేసినాదీ!

ఎడతెగని జలమంతు
సడమ నో పడవంటు!
పడవెక్కి నా యెంకి పయన మయ్యిందంటు!

పడుకుంటేనా కేటో బ్రమ పుట్టినాదీ!
కడుపులో సెయ్యేసి కదిపేసినాదీ!

యెంకేటొ బ్రమపుట్టి
యెనక తిరిగిందంటు!
సందెగాలికి పడవ సాగిపోయిందంటు!

పడుకుంటె నా కేటో బ్రమ పుట్టినాదీ!
కడుపులో సెయ్యేసి కదిపేసినాదీ!

సిటిగాలికి యెంకి
పై కెగురుతాదంటు!
పడిపోయి సట్టితో పడవెల్లినాదంటు!

పడుకుంటె నా కేటో బ్రమ పుట్టినాదీ
కడుపులో సేయ్యేసి కదిపేసినాదీ!

పిల్లసిగలో పూలు
కళ్ళిప్పినాయంట!
మిడిసిపాటున దోనె మిరిపోయిందంట!

పడుకుంటె నాకేటో భ్రమ పుట్టినాదీ!
కడుపులో సెయ్యేసి కదిపేసినాదీ!

మెడసోటు పూసోటి
మినుకుమంటాదంట!
పంతాన గంతేసి పడవ పోయిందంట

పడుకుంటె నాకేటో భ్రమ పుట్టినాదీ!
కడుపులో సెయ్యేసి కదిపేసినాదీ!

అంసల్లె బొమ్మల్లె
అందాల బరిణల్లె
సుక్కల్లె నాయెంకి సురిగిపోయిందంట!
పడుకుంటె నాకేటో భ్రమ పుట్టినాదీ!

# కను బొమ్మలు

నన్ను తలుసుకు యెంకి కన్ను మూయాలి!
కనుబొమ్మ సూడాలి!
కరిగిపోవాలి!

నన్ను కలలో సూసి నవ్వుకోవాలి!
కనుబొమ్మ సూడాలి!
కరువు దీరాలి!

నిదరలో సిగపూలు సదురుకోవాలి!
కనుబొమ్మ సూడాలి!
కమ్మగుండాలి!

పిలుపేదో యినగానె తెలివిరావాలి!
కనుబొమ్మ సూడాలి!
కతలు తెలియాలి!

# సాలు! సాలు!

మనిసే సాలు! మనిసి మాటే సాలు!
మనిసి వోసనే సాలు! మనిసే సాలు!

ఏతాము తెడురుంగ యెంటుంటే సాలు!
వొంటరెగ సిటికేసి పుంత కలిపేను!!
మనిసే సాలు......

యెంకి యందెల గలగ వినబడితే సాలు!
కళ్ళు మూసుకు సీరు మళ్ళెత్తేను!!
మనిసే సాలు......

యెంకి గా లోకసారి యిసిరినా సాలు!
తోటంత రాజల్లె తొవ్విపోసేను!!
మనిసే సాలు......

అందాల నా యెంకి వుందంటె సాలు!
నిబ్బరముగా రేత్రి నిదరపొయ్యేను!!
మనిసే సాలు!!......

# ఆ కాలపు నా యెంకి

దూరాన నా రాజు కే రాయిడౌనో!
ఈ రోజు నా రాత తే రాలపాలో!

సీమ సిటుకనగానె
సెదిరిపోతది మనసు...
కాకమ్మ సేత్తైన కబురంప డా రాజు
దూరాన నా రాజు కె రాయిడౌనో!...

కళ్ళకేటో మబ్బు
గమ్మిసట్టుంటాది...
నిదరల్లో నా వొల్లు నీరసిత్తున్నాది
దూరాన నా రాజు కే రాయిడౌనో!......

ఆవు 'లంబా' యంట
అడిలిపోతుండాయి——
గుండెల్లో వుండుండి గుబులు బిగులౌతాది
దూరాన నా రాజు కే రాయిడౌనో!......

తులిసెమ్మ వొరిగింది,
తొలిపూస పెరిగింది——
మనసులో నా బొమ్మ మసక మసకేసింది
దూరాన నా రాజు కే రాయిడౌనో!......

# ఉత్తమా యిల్లాలు

ఉత్తమా యిల్లాలి నోయీ!
నన్నుసురు పెడితే దోస మోయీ!
నిదరలో నిను సూసి సెదిరే నేమో మనసు!
సొరుగు వోరంత నా సరస కురికారంటు!
ఉత్తమా యిల్లాలి నోయీ!......

'ఏలనే సవ్వం'టు! 'ఏడుపేలే' యంటు
పదిమంది-ఆయింత పగలబడి నారంటు
ఉత్తమా యిల్లాలి నోయీ!......

గాలెంటు వోయమ్మ! యూకెంటు వోయమ్మ!
యిరుగు పొరుగోరంత యిరగబడి నారంటు!
ఉత్తమా యిల్లాలి నోయీ!......

యీబూది ఒకతెట్టె! యీ పింకొంపెతె తట్టె.
నీలు సిలికే దొరతె! సిలిసి సూసే దొరతె!
ఉత్తమా యిల్లాలి నోయీ!......

సొటు నుండే యెంకి సబకు రాజేశావ?
పదిమంది నోళ్ళల్లొ పడమంటు రాశావ?
ఉత్తమా యిల్లాలి నోయీ!......

# పిల్లోడు

యెంకితో తీర్తాని కెల్లాలి
సంతలో పిల్లోడు సంబ్రాలు పడుతుంటె
యెంకితో తీర్తాని కెల్లాలి!

నెత్తిమూటంత నెత్తుకోవాలి!
కొత్తమడతలు దీసి కట్టాలి!
అడవి దారుంట యెంట నడవాలి!

బరువు మారుసుకోంట పక్కనే నవ్వాలి!
యెంకితో తీర్తాని కెల్లాలి!
సంతలో పిల్లోడు సంబ్రాలు పడుతుంటె
యెంకితో తీర్తాని కెల్లాలి!

పాతనాయికి పూసు తలవాలి!
దాంకోడుగున కీసు లాడాలి!
'తప్పు నీదే' యంట చెప్పాలి!
దైవ మున్నాడాని దడిపించుకోవాలి!
యెంకితో తీర్తాని కెల్లాలి!
సంతలో పిల్లోడు సంబ్రాలు పడుతుంటె!
యెంకితో తీర్తాని కెల్లాలి!

**కతకాడ కూసింత నిలవాలి!**
**కతగాడు మావూసె సెప్పాలి!**
**నను చూసి పిల్లోడు నవ్వాలి!**

మాలోన మా మేటా మతు లిరుచుకోవాలి!
యెంకితో తీర్తాని కెల్లాలి!
సంతలో పిల్లోడు సంబ్రాలు పడుతుంటె!
యెంకితో తీర్తాని కెల్లాలి!

**కోనేటిలో తాన మాడాలి!**
**గుడిసుట్టు ముమ్మారు తిరగాలి!**
**కోపాలు తాపాలు మానాలి!**

యిద్దరము పిల్లోణ్ణి యీశుడికి సూపాలి!
యెంకితో తీర్తాని కెల్లాలి!
సంతలో పిల్లోడు సంబ్రాలు పడుతుంటె!
యెంకితో తీర్తాని కెల్లాలి!

# ముందు పుటక

నా పక్క తిరిగి మాటాడావా యెంకి ?
యీ సిక్కు నీ విప్పగలవా?

యీ జంట విడిపోయి
యే వాడనో తేలి,
యెంకి పాటినగానే
యెదర నిలిసే దేవరా?

నా సూపు
సెదర గొట్టే దేవరా?

నా తోవ
నడును నేసేదెవరా?

నా పక్క తిరిగి మాటాడావా యెంకి!
యీ సిక్కు నీ విప్పగలవా?
మనసేతితో నాటి
మన సొంతమని పెంచి

మనకోట యీ తోట
మరపు రాకుంటాదా?
నా గుండె?

మరిగిపోకుంటాదా?
నా పక్క తిరిగి మాటాడవా? యెంకి!
యీ సిక్కు నీ విప్పగలవా?

వొయిసుంటమే నీతో
వొరుగుతాడని నమ్మి
కలిసున్న నాకాసి
కన్నెత్తి సూసేవ
నీ వొన్న
సిన్నేలు సూపేవ?

యింతింత

అన్యాయ ముంటాదా?
నా పక్క తిరిగి మాటడవా? యెంకి!
యీ సిక్కు నీ విప్పగలవా?

# పంటు సేల కే పయనం

యీ యేపు నో యూపు ఆ యేపు నో యూపు
వోదాపుంచుప నడుము నా యెంకి

యీడు
వోడుగా నిలుసుంటె నా యెంకి

ఆటు
లాపతా పెరిసుంటె నా యెంకి

నన్నె
సూడుమన్నట్లుండు నా యెంకి!
యీ యేపు నో యేరు ఆ యేపు నో యేరు
యేక్క పంపేకి నడుము నా యెంకి

తలను
పాలకడ వెత్తుకొని నా యెంకి

సేత
పూలు పుణుకుకొంటు నా యెంకి

పూల
బూర వోయిస్తానె నా యెంకి

నన్నె
పోలుందుమంటాది నా యెంకి

యీ కాడ నో కొండ ఆ కాడ నో కొండ
కొండ కోనల నడుమ నా యెంకి
పాల
కుండ దించుకోని నా యెంకి
గుడికి
పండ మెడతావుంటె నా యెంకి
సూడ
వెండేళ్ళ కనుపించు నా యెంకి!
ఈ సాయ నో సేను ఆ సాయ నో సేను
సేల రెంటికి నడుమ నా యెంకి
పాలు
పూలు నా కందిచ్చి నా యెంకి
సొమ్ము
లేన మన'' సంటాది నా యెంకి
గుండె
జాలి పుట్టిస్తాది నా యెంకి!

# సాఁ పే లా!

సాఁపేలా? నీకు మాఁపేలా? సిన్న తనమేలా? సిగ్గేలా?

ఆ సీమ యీ సీమ
అంద రందాలు
తిన్నంగ నిను సూసె
దిద్దుకుంటారు!
సాఁపేలా? నీకు మాఁపేలా?......

ముందు మన పాపణ్ణి
కింద దిగనీరు
యెంకి కో వంటారు!
యెత్తుకుంటారు!
సాఁపేలా? నీకు మాఁపేలా?......

యెం కొక్క దేవతై
యెలిసె నంటారు—
యింటింట పెడితారు
యెంకి నీ పేరు!
సాఁపేలా? నీకు మాఁపేలా?......

# దీపం

ఆరిపేయవె దీపమూ!
యెలుగులో నీ మీద- నిలపలేనే మనసు!
ఆరిపేయవె దీపమూ!

జిమ్ముమంటా తోట
సీకటై పోవాలి
సీకట్లో సూడాలి
నీ కళ్ళ తళతళలు!
ఆరిపేయవె దీపమూ!

తళుకుతో నీ చూపు
తలుసుకొని తలుసుకొని
సీకట్లో నా కళ్ళు
సిల్లులడ సూడాలి!
ఆరిపేయవె దీపమూ!

సూపులే ఆపేసి
చూపు పూసే మరిసి
వొక రెపుగ కిం కొకరు
వొరిగి నిదరోదాము!
ఆరిపేయవె దీపమూ!

# కనుపాప

అద్దమే లంటాది అద్దాలు తెలప
ముద్దుమాటల కెంకిదే ముందు నడక
అద్దమే లంటాది అందాలు తెలప...

కంటెదర నా కాడ కనిపాపలో నీడ
సూసుకొంటా నొసట సుక్కెట్టుకుంటాది!
అద్దమే లంటాది అందాలు తెలప!
ముద్దుమాటల కెంకిదే ముందు నడక!

కనిపాపలో నీడగని నవ్వుకుంటాది
మొకము సిటిలిస్తాది రకరకము లవుతాది!
అద్దమే లంటాది అందాలు తెలప!
ముద్దుమాటల కెంకిదే ముందు నడక

కంటి దరి నా కాడ కంట నీ రెడతాది
కనిపాపలో నీడ మన సదరగొడతాది!
అద్దమే లంటాది అందాలు తెలప!
ముద్దుమాటల కెంకిదే ముంయు నడక!

# పడవ

ఆపలేనే యెంకి యీ పడవ యిసురు!
పొదలేనే యెంకి పదము లీ రొదలో!

పడవ సల్లగ నడిపి
పదము నదు వంటావు!
కన్నుమంటా యేరు
గాలి నెగదోసింది!
ఆపలేనే యెంకి యీ పడవ యిసురు!......

వోరుగాలే పాట
దారి కడతా వుంది!
బేటి కురికే పాట నోట గొడతా వుంది!
ఆపలేనే యెంకి యీ పడవ యిసురు!......

తల మలుపుకొని పాట
తరలింది కామోసు!
దేముడల్లే లోనె తిరుగుతున్నా దేయా!
ఆపలేనే యెంకి యీ పడవ యిసురు!

యెన్నెలంటే పాట
కెంత మనసపుతాదొ
పాట సాగేతలికి
పయన మే మవుతాదొ!
ఆపలేనే యెంకి యీ పడవ యిసురు!

# ముందు గతి

ఎక్కవే, కొండ నెక్కవే!
నా సక్క నెంకి యెక్కవే!
కొండ నెక్కవే!

పక్క సూపులు మాని
పయికెల్లి పోదాము!
యెక్కవే, కొండ నెక్కవే!
నా సక్క నెంకి యెక్కవే!

ముందు నువ్వుంటె నే
కిందా సలబడగలను
నీ నీడనే తొక్కు
కొని సులువుగ రాగల
నెక్కవే, కొండ నెక్కవే!
నా సక్క నెంకి యెక్కవే!

నాలు గడుగు లేసి
నవ్వుతో పిలు యెంకి॥
పిలుపు నవ్వే నాకు
ములుగఱ్ఱ కాగలదు!
యెక్కవే, కొండ నెక్కవే॥
నా సక్క నెంకి యెక్కవే॥

తెల్లన్ని నీ పైట
సల్లంగ యిసిరోలె
ఆగాలి నా కాలి కట్టె
ఖగ ఖగ మండు

నెక్కవే, కొండ నెక్కవే॥
నా సక్క నెంకి యెక్కవే॥

పదిమెట్లు పయికెల్లి
పల్లకుండా సూడు——
పగబట్టు పాములై
పయికి సర్రున వత్తు

నెక్కవే, కొండ నెక్కవే॥
నా సక్క నెంకి యెక్కవే॥

యెల్లెల్లి పయికెల్లి
యిద్దరము కలిసి
మూట లివతల పెట్టి
మునిగిపోయెము పైనె

యెక్కవే కొండ నెక్కవే॥
నా సక్క నెంకి యెక్కవే॥

# గోవు మా లచ్చిమి

గోవు మా లచ్చిమికి కోటి దణ్ణాలు!
మనిషికైనా లేని మంచి పోకిళ్ళు!
యెంకితో కూతుండి
యింత సెపుతుంటే
కనతోటి మనిసల్లె
తల తిప్పుతాదీ!
గోవు మా లచ్చిమికి కోటి దణ్ణాలు......

యెంకి సరసాలాడ
జంకుతా వుంటే
సూసి సూడక కన్ను
మూసి తెరిసేదీ!
గోవు మా లచ్చిమికి కోటి దణ్ణాలు......

కోరి కూకుని నేనె
పోరు పెడుతుంటే
తల్లిడిపు పిల్లల్లె
తెల్లబోతాదీ!
గోవు మా లచ్చిమికి కోటి దణ్ణాలు......

# ముత్యాల పేరు

అద్దములో నా రాజ
అంత నీ రూపు!
ఇంత ము త్తెములోన
యిరికె నేలాగు?
ఇన్ని పొంకాలున యెంకిపే నీవు?
ఇంత నా గుండెలో యిమిడిపోతేదా?
వో సూపె రూపె
వో నవ్వె రాజా
యిన్నింటి వో పాటె
యెటు సెదిరినాదో?

మాటలో మనసులో మంచిలో-యెంకి
సొగసు నీ వో సాకె అగపడవ నాకూ॥
అటు తిరగ విటు మసల
వా మరమ మేటో?
ఆణిము త్తెము లోన
ఆడిపోతావే?
కనుకల్లె సినుకల్లె కూకుండె యెంకి!
కనబడకె మనసులో గంతులేయవటే?

# ఆనాటి నావోడు

ఆ నాటి నావోడు సెందురూడా
అలిగి రాలేదోయి సెందురూడా!

"యెంకి మన మిద్దరమె
యెవ్వరో" ద్దన్నాడు;
"యీ సేలు యీ తోట
లెంతనీ"వన్నాడు——

మాటాడుతుంటంగ సెందురూడా!
మంచిదా పోయెవు సెందురూడా!
"కలకాల మీదినమె
నిలుసు మన" కన్నాడు
"గాలికైనా తాను
కవుగిలీ"నన్నాడు——

నను సూసి నవ్వేవు సెందురూడా!
నాయనా నాముద్దు సెందురూడా!
నా కాసి సూశాడు
నీ కాసి సూశాడు
"మద్దె సెంద్రుడె మనకు
పెద్దమని" సన్నాడు——
కన్నీరు నీకేల సెందురూడా!
కనికారమే కాన సెందురూడా!!

# సుక్క

సుక్కెక్కడున్నాదో సూడవే చెల్లీ!
బారెడైనా కొండ పైకి సాగిందేమొ!
సుక్కెక్కడున్నాదో సూడవే చెల్లీ!...

తాను నిలిపిన గడువు దాటిపోనే లేదు—
కాలు సేతులు పక్క కంటుకొని పోనాయి!
సుక్కెక్కడున్నాదో సూడవే చెల్లీ!...

సుక్కతోనే కొండతెక్కొత్తునన్నాడు—
మబ్బో మనిసో కొండ మలుపు పరకాయించి!...
సుక్కెక్కడున్నాదో సూడవే చెల్లీ!...

నా సొగసు నన్నైన సూసుకోనీదమ్మ...
ఆవు మెళ్ళో మువ్వలల్లె మోగినవేళ!
సుక్కెక్కడున్నాదో సూడవే చెల్లీ!

# వుత్త మాటలు

"వుత్త మాటలు నీవి పొ"మ్మందిరా
యెంకి
"కొత్త మాటలు పాడుకొ"మ్మందిరా

వూరెల్త నని పలికి
మారేస వేసుకొని

"సకినాల పా లొచ్చు
సకిన మడు"గన్నాను—

"వుత్త మాటలు నీవి పొ"మ్మందిరా
యెంకి
"కొత్త పాటలు పాడుకొ"మ్మందిరా

"యీ రోజు నీ రాజు
వూరెల్లినా"డంటి
"యేరాపులో రూపు
మారిపోయిం"దంటి

"వుత్తమాటలు నీవి పొ"మ్మందిరా
యెంకి
"కొత్తపాటలు పాడుకొ"మ్మందిరా

“మొదల మీరీ యేటి
మొగనె కలిశా”రంటి
“మెరుపల్లె పాటెత్తి
మురిపించినా”డంటి

“వుత్తమాటలు నీవి పో”మ్మందిరా
**యెంకి**
“కొత్తపాటలు పాడుకో”మ్మందిరా

“కొద్దిలో వొరహాల
కొడుకు నెత్తే”వంటి
“యీ నిజము తేలేతె
యీనాము లి”మ్మంటి

“వుత్తమాటలు నీవి పో”మ్మందిరా
యెంకి
“కొత్తపాటలు పాడుకో”మ్మందిరా

# కొత్త పాటలు

# అంకితము

నా 'రవల వెలుగుల' పాటలో

తలదడుపుకొని తబ్బిబ్బైన

అద్భుత మూర్తికి

# వెలుగు నీడలు

కోటి గొంతులు గలిసి
పాట పాడేతీరు
వెలుగు నీడల నడుమ
నిలిచి ఆలింతు

ఏటి మిలమిల లోన
తోట నవనవ లోన
వెలుగు నీడల పొత్తు
తెలిసి పాలింతు

"ఎంకెవ్వ"రని లోక
మెప్పుడైన కదిపితే
వెలుగు నీడల వైపు
వేలు సూపింతు

# సాపం

కత్తిమీదే సాము, కొత్తిమీదే కూడు
వెరిగి సత్తున వారె విస్తుపోయేరు!

ఎన్నడూ నా నోటి
సున్నితము పోనీదు—
కటువైన పలుకంటె
కలి వెలవుతాది!

కత్తిమీదే సాము, కొత్తిమీదే కూడు
సత్తు వెరిగిన వారె విస్తుపోయేరు!

సూపుతో మాటాడి
వూపిరితో తెనిగించు
కనుబొమ్మతో నవ్వి
మనసు కరిగించు!

కత్తిమీదే సాము, కొత్తిమీదే కూడు
సత్తు వెరిగిన వారె విస్తుపోయేరు!

మన యెంకె యని కాని
ననుపులకు పోరాదు...
తొలిగినా కలిగినా
దూరదూరానే!

కత్తిమీదే సాము, కొత్తిమీదే కూడు
సత్తు వెరిగిన వారె విస్తుపోయేరు!

# తెరచాటు

తేపకే నా యెంకి తేపకే నిదరా
యీపాటి సుకము నే నింతవర కెరుగనే
తేపకే నా యెంకి...

కలలోన నా యెంకి
కతలు సెప్పుతున్నాది—
పులికులికి పడుకోంట
'ఊఁ' కొట్టుతున్నాను! తేపకే...

కతలోని మనిసల్లె
కాసింతలో మారి
కనికట్టు పనులతో
కత నడుపు తున్నాది! తేపకే...

రెక్కలతో పైకెగిరి
సుక్కల్లే దిగుతాది
కొత్త నవ్వుల కులుకు
కొత్త మెరుపుల తళుకు తేపకే...

తెలివి రానీయకే
కల కరిగిపోతాది...
ఒక్క నేనే నీకు
పెక్కు నీవులు నాకు! తేపకే...

# రాగతనం

కొమ్మలో కోకిలా 'కో' యంటదే...
రాగతనమో యేమొ బాగువో గెరుగదే,
కొమ్మలో కోకిలా...

యెంకి దూరా నుండె
ఏటివరి నేనుంటి
"సావాస మింకెవరొ
సందడెవరో" నంటి! కొమ్మలో...

పూ లెరుగ నా కోత
నీ లెరుగ నా మోత—
మనుగడల కెవరితో
మనసు కలిపేడంటి? కొమ్మలో...

ఏటి కడుపున దాగి
తోట నిదరోయింది
'ఆలనా' నా సొదకు
'పాలనా' యనుచంటి? కొమ్మలో...

తరిపు తరిమేశాను
తిరిగి 'కో కో' యంది...
ఆడిందె ఆటగా
పాడిందె పాటగా! కొమ్మలో...

# పూల బాసలు

పూల బాసలు తెలుసు యెంకికీ
తోట
పూల మనసు తెలుసు యెంకికీ!

పూల మొక్కల నీటి
జాలుగని నిలుసు
పూలన్ని నీ పాటె
ఆలించె నంటాది! పూలబాసలు...

పూలంటు కాలంటి
పున్నె ముందంటాది
పగలమారీ పడుచు
నగదోడిగె నంటాది! పూల...

తరలెత్తి పూపడవ
పరుగెత్తుతూవుంటె
దా రెంట పూ లొంగి
దణ్ణమిడె నంటాది! పూల...

పూలతో వియ్యాలు
పూలల్లో కయ్యాలు
మానస్లె నన్నుంచి
తానెపూవౌనేమొ! పూల...

# క ల త ని ద ర

ఈ రేయి నన్నొల్ల నేరవా? రాజా!
ఎన్నెలల సొగసంత యేటి పాలే నటర!

ఆకాశ మే మూలో
అణిగిపోయిన రేయి
యెటి సెందురుడల్లె
పాటు సూపుల కులికి—

ఈ రేయి నన్నొల్ల నేరవా? రాజా!
ఎన్నెలల సొగసంత యేటి పాలే నటర!

ఆకాశమా తీరు
అడలిపోయిన రేయి
మాట తెరుగని పాప—
ఏటి గిలగిల సూసి—

ఈ రేయి నన్నొల్ల నేరవా? రాజా!
ఎన్నెలల సొగసంత యేటి పాలే నటర!

ఆకాశ మా వొరస
ఆవులించిన రేయి
మిసమిసలతో యేటి
పసలతో నను మట్టి...

ఈ రేయి నన్నొల్ల నేరవా? రాజా!
ఎన్నెలల సొగసంత యేటి పాలేసటర!

యెలుతు రంతా మేసి
యేరు నెమ రేసింది
కలవరపు నా బతుకు
కలత నిదరయ్యింది—

ఈ రేయి నన్నొల్ల నేరవా? రాజా!
ఎన్నెలల సొగసంత యేటి పాలేసటర!

ఒక్క తెను నాకేల
ఓప జనాని సుకము!

ఈ రేయి నన్నొల్ల నేరవా? రాజా!
ఎన్నెలల సొగసంత యేటి పాలేసటర!

# తబ్బిబ్బు

రవల వెలుగుల గంగ రమ్మందిరా...
యెంకి...
శివమెత్తి తానాలు చేసిందిరా!

సిరులతో ముత్యాల
సరుల చెల్లాటతో
సిరిసిరీ మువ్వలా
చిందులా గంతులూ

రవల వెలుగుల గంగ రమ్మంది—
యెంకి
శివమెత్తి తానాలు చేసిందిరా!

సికలోన సిక కలిపి
మొకము మొకమూ కలిపి
వెలుగు దేవతకు చ
క్కిలిగింత లెట్టింది!

రవల వెలుగుల గంగ రమ్మందిరా...
యెంకి
శివమెత్తి తానాలు చేసిందిరా!

నీలలో మునిగింది
తేలింది వెలుగుతో
మబ్బు సెందురుడల్లె
మనిసిలో మనసల్లె

రవల వెలుగుల గంగ రమ్మందిరా—
యెంకి
శివమెత్తి తానాలు చేసిందిరా!

కాశిదేవుని యెదుట
గరవాన నిలిసింది—
తల తడుముకొని తానె
తబ్బిబ్బులైనాది!

రవల వెలుగుల గంగ రమ్మందిరా...
యెంకి
శివమెత్తి తానాలు చేసిందిరా!

# కాశీ రాణి

నా మాట తెలుపవే నా రాజు తోటి
మా మనసులను కలుపు మా కాశీరాణి

నా కళ్ళలో చూచు
ఏ కాడో తలపుంచు
తల పచట వల పిచట
తగునటమ్మా తనకు? నా మాట...

వనమంత వొంటిగా
దినమంత తిరుగునే
తన నీడ పొడైన
సనువు లేదే నాకు! నా మాట...

అలి సలిసి యిలు సేరి
అడగనీడే బాధ॥
మనసునైనా పొద
మంటనీడే నన్ను॥ నా మాట...

నవనీతమే రాజు
అవలీల పనినీకు
వలపు మాటలు కెంత
శిలలైన కరుగునే! నా మాట...

# మాటు కోటలు

ఆట పాటలలోనె మరిచినావా రాజ!
మాటకోటల లోనె మసల మన్నావా?

వరస దీపాలుంచి
సరసనే నిన్నుంచి
ఆ కాంతి నీ కళ్ళ
గని మొక్కుకొను నన్నె ఆట...

నెలవంక పలకలో
నీ రూపె గీతురా
తలవంచి నెలయేట
ఆ రూపె సూతురా ఆట...

కలలోన నీవు నా
కంటి కవుపడకున్న
మెలకు వయ్యేదాకా
కలవరించేను నన్ను (గిలగిల్లాడే నన్ను) ఆట...

కందు ఎరుగని మనసు
గాయమైపాయెరా
నీకె చేటని కంట
నీరు రానీనురా ఆట...

# సంద్రం

యింతేనటే సంద్ర మెంతో యనుకొంటి
మనకూ సూరీడుకూ మద్దెనుండేనా!

నా పీతి నా జాతి
నా వారె పోనాడ
మరిగి నా మనసు సా
గరమాయె నన్నారు ఇంతే..

నా రాజె నా కాసి
వేరు సూపులు సూడ
కడలివలె నా గుండె
కలతబడె నన్నారు ఇంతే..

సత్తె మెరిగిన పాప
పొత్తిళ్ళలో దాగి
కన్నీరు మున్నీరు
కరిగి స్తినన్నారు
అంచు దరి లేదంటె
అమృత ముంటాదంటె
దేము డంతుంటాదొ
ఏమొ యనుకొన్నాను ఇంతే..

# కుచ్చితాలం

ఎంకి పులకల కలలు
కెడమీయ గోరి
అడగడుగు నిలిచేను
ఆలకించేను

*　　*　　*　　*

పెదవి సివురాకులను
కదలింప గోరి
అడిగిందే అడిగేను
ఆలకించేను

*　　*　　*　　*

ఎంకి కళ్ళను జారు
జంకు కనగోరి
పయనాలు నటియించి
ఖయలు దేరేను

# యెంకి రాణి

పూల బూరసు వేడి
గాలితో నింపి
తేనె గొంతున వింటి
తీరైన పాట

♦ ♦ ♦ ♦

గాలిలో యెగరేసి
నీల చుక్కలను
రమ్మంటి చేతిలో
రాలె రత్నాలు

♦ ♦ ♦ ♦

పూలతో యెంకి నే
పూజింప బోతి
యెంకి నిలువున మెరిసె
యెవ్వరో రాణి

# నేను - తాను

తనువంత నా రాజు తపసె యని - నేను
మనసులో యెంకితో మంతనము - తాను

బతుకంత నా రాజు పాటె యని - నేను
పాటలో యెంకిలో పల్లదనము - తాను

నిదరంత నా రాజు నీడేయని - నేను
కలలోని యెంకితో కిలకిలలు - తాను

జగమంత నా రాజు సొగసె యని - నేను
అద్దమున యెంకితో విద్దెములు - తాను

# కలపోత

ఏ తపము నే జేయవలెనో
యెంకితో
ఎటుల నే నేక మవగలనో

శిశువులో మా జంట
చిన్నెలున్నాయంట
బాలలే మనకన్న
మేలు లేయంటాది — ఏ తపసు—

తన రూపె నా మేన
తళుకు మన్నాదంట
నిలపజాలని సిరులు
నీకె తగునంటాది — ఏ పతసు—

నా కంట కననీదు
నా కెంత మననీదు
తను లేని కలయేల
కని నే మనగ రాదు — ఏ తపసు—

తలపోసి మా కలలు
కలబోయ వలెనంట
గారీశులకె బాగ
గరవ భంగము కాగ — ఏ తపసు—

# నాగరీకాలు

నా పేరె నా రాజు జపమన్న అపవాదు—
యీ పుటకదే కాదు యెప్పటికి పోదు, నా పేరె—

పరస వారెవరైన
తరచి తరచడిగినా
తప్పించు నా పేరు—
తలపడే తలపడే

ఏకాంతము నైన
'యెంకి' యని పిలువడే
చప్పన్న పేరెట్టు
చెప్పకుంటే రట్టు                                   నా పేరె—

పక్షి పేరొకమారు
పండు పే రొకమారు
రాలేన ఒక తీరు
వూలేన పలుమారు                                   నా పేరె—

ఏనాటి వరములో
యీ నాగరీకాలు
పాటలో తన పరువె
బతుకులో బరువాటే!

# ఆడ్డగింపు

యిప్పుడు డెటులుంటివో చెప్పుకోయి!...
"చిన్ని వన్నెలరామా——" చెప్పనీవే మే

*　　*　　*

యీ గొంతు పలికేది యెవరి పదమోయి?
"వొంక వొంపులు లేని-" జంతు నీ కేల?

*　　*　　*

వనమంతలో చక్కదనమెవరిదో యీ?
"హెంకాల పోకిళ్ళ-" పోకెనువుగాదే!

# పూల యుద్ధము

నా యాస రగిలింప
సాయముగ యెంకి
పూల దన చెక్కిళ్ళ
మేలుకొలిపేను...

* * *

బాధ నా యెదనింప
సాధనగ యెంకి
పెదవి జిగజిగ పూల
పదును పరిచేను

◆ ◆ ◆

విసిగించి నన్నొంప
పీలుగా యెంకీ
పూలలో రాచకా
ర్యాలు సలిపేను

◆ ◆ ◆

కోపాల నా కోపు
కూలువగ యెంకి
పూల రంగములోన
కాలు దువ్వేను...

# పౌరుషము

ఏ వూరో నే వోవ ఎంకె దొరయింట—
నా వేసమున యెంకి నటియించు నంట,

చెట్టు తల నాలాగు
చిత్తగించుటసాగు—
ఒక తీగె తలపాగ
ఒకతె సిగ దిగలాగ! ఏవూరో!...

ఆవులను నావలెను
అదిలించుకొవలెను.
గలగలలు విలుబొమలు
తెలిసి కలబడి ఆలు! ఏవూరో...

పసిబాలు ననుదోలి
కసరు విసరులనేలు.
పాల గని కోపాల
బాల పకపకలాడ! ఏవూరో...

యీ వింత యీ లోన
ఆ పంక నే గన్న
నేరమంతా నాదే
నేరమంతా నాదే
పౌరుషము నా మీదె

# వనదేవి

మనకేల యెడబాటు
లనుచు నా యెంకి
వనదేవి కనబోయి
వరమండె రేయి

♦ ♦ ♦

విడిచింది నన్నింట
నడిచింది అడివంత
అడుగడుగు కనుతెత్తి
ఆకసపు తల మొత్తి...          మనకేల

♦ ♦ ♦

తొలినాటి మా కతలు
తలపోతలో యేమొ
పశ్చాత్తాపములో పళ్ళు
తుళ్ళింత వడెనంట          మనకేల

అచటచట మా నటన
ఆనాలు కాబోలు
కంఠహారవు వేయి
కళ్ళు సుడివడెనంట మనకేల

♦ ♦ ♦

ఆ లోయ లా యేరు
లా లోకమే వేరు
సిగనగను మిన్నంత
దిగి దిగులుపడెనంట మనకేల

♦ ♦ ♦

వనదేవితో గుడిని
మనివాయెనే తేదో-
యింతలో యింటిలో
యెటు చూసినా యెంకె! మనకేల

# ఏకాంతాలు

'యీ సందె కీ యంద మెవ్వరిదీరోయీ!'
'ఆకాశమున విల్లు అంకాన యెంకి'

◆ ◆ ◆

'రేయ ముచ్చటల చెలరేగి రెవరోయీ!'
'నెలవంక దరిచుక్క చిలిపి నా పక్క!'

◆ ◆ ◆

'పగలు రేలెడబా తెరుగ రెవ్వరోయీ!'
'శంకరుడు సతియచట యింకెవ్వరిచట!'

# సరాగాలు

పూవు నేనైతే
నే
నీ వలపునౌదు!
పూ నిన్నె జగమంత
ధ్యానింపజేతు

♦ ♦ ♦

నేను కోయిల నైతే
నీ రాగమౌదు!
దిశ లహో నిన్నె
కీర్తింపగా జేతు!

♦ ♦ ♦

రాయి నేనైతే?
నీ
ప్రాణమ్మునౌదు!
ముజ్జగము నిన్నె
మొక్కగా జేతు!

♦ ♦ ♦

నీవు నేనైతే!
నిను నీలోనె కందు!
నేను నేనుగ నుంటె?
నీలోనె యుందు!

# కల కలిమి

కల పూల సరులచటు
కలవేమొ యంచు
కల తెలివిగనీ తోటు
గాలించు యెంకి

◆ ◆ ◆

కలజాడ లీ మేన
నిలచెనో యంచు
అద్దాన యేమేమొ
దిద్దుకొను యెంకి

◆ ◆ ◆

కలలోని కతలన్ని
కనబడునొ యంచు
కల మిణుగురుల గన్న
కులుకు నా యెంకి

◆ ◆ ◆

కనిపెట్టి నే సరిగ
కల చెప్పుకొనగ
కలి కలిమి సత్తెమని
కులుకు నా యెంకి

# రాకపోకలు

ఏ లోకమో పోక; ఎటకో నా రాక
యితరు లెవ్వరి కెరుక యెంకికేగాక!

చేలపాటున నేను
చెట్లచాటున తాను
పాటు జగమును రేపు
పాటు యుగమును బాపు ఏ లోకమో...

మోటు నడుపుట నేను
తోట తడుపుట తాను
మనిసినే యని వగతు
మాకునై పోవలతు ఏ లోకమో...

చేనులోనే నిదర
తాను వెలుగుచు యెదర
స్వప్నలోకము దించు
స్వర్గమును స్వారించు! ఏ లోకమో...

# నటీ నటులు

"ఎంకి నా పేరితని
కేమి లేదట పేని
"నెవ రెరుగ రంటా!"
"నామకానామకుల నటనె నే డంతా"
"యుగయుగము ఒకరొకరి"
తగిలినామట, చేయి
మిగిలినామంటా!
"పగలు రేయలు సుంత పట్టుబడకుండ"
"వాలి కౌగిలి సుకము"
నేలినామట చూపు
కలిపినామంటా!"
"ఆకసము భూమి యటు లంటుకోకుండ
'ఒక్కౖౖఱై సరసాల'
చొక్కినామట మింటి
"కెక్కినామంటా!"
"బింబ ప్రతిబింబములు వీడి విడకుండ!"
"ఇంత యెంకితో నటన
యెవ్వరోనట యీత
డెవ్వరోనట, యెంకి
"రవ్వపాలంటా!"
'ప్రకృతి సుందరి జంట వరుస కెటులంట!'

# ఎంకి కళ

ఇంక నను పిలిచేర? యింత తలిచేర?
యెంకికేగాక నా కిటు వూరా - పేరా?
నెమిలె నరుగని యురుగు
నేలచూపుల దిరుగు
యెంకిదరి శ్రీనించు
యెన్నొ్ లయల నటించు ఇంక...

నా గోవె నన్నె నా
నా గతుల నలయించు
యెంకి కడ యిల్లాలు
యెంకి చెయ్యాానాలు ఇంక...

నే నాటు పూలంచె
నే నంటితే అంటు—
యెంకితో సరదాలు
ఏక నసుమానాలు ఇంక...

ఏది నే పాడినా
ఎంకి పాటె యనేరు
ఏ పదములోనైన
ఎంకి కళనె కనేరు ఇంక...

# ఎంకి కల

నిన్న నా కలలోన విన్నావుకాదా
వున్నదున్నట్టు తెలుపు ఒట్టు నామీద

బంగారు రెక్కల
పక్షిమనుషులు నన్ను
పైనుంచి కని దిగుచు
ప్రశ్న చేసిరి నిన్న — నిన్న...

వెలుగు చిలికెడు నోటు
వింత గొలిపెడు మాట
పాడియాడిన మురువు — నిన్న...

పదపదము చిత్తరువు
ఏళ్ళ కొండల గుళ్ళ
నెరిగి పైగని యనిరి—
"ఎంకిదెదో ఎదోలోక
మెపుడు ఏము ఏ మొగాక" — నిన్న...

కల నాదేపద యన్న
గర్వాన వినసపుడు
కల మారమెరుగుర రె
క్కల నీవు నీ విపుడు — నిన్న...

# పూలసేవ

హోనుతే నే ఇంత పూల చాయలకు
పూల సేవమె ప్రోవలిడె మాకు హోనుతే...

గోపూజ పూలు నే
కోయగా తడవాయె__
పువ్వు పువ్వు నడుమ నేనె
కవ్వులకెర నవ్వుదనట! హోను...

తను వలచి పూలెనా
తలనుంచ తప్పాయె__
తనకంపె పూలెనా
తలనేయి శ్రీలంట! హోను...

ఈ మేని పూతావె
యెడము మా కిడనాయె__
యవి తెర వనలక్ష్మి
దాచుకొన్నాకంట! హోను...

మనసు తెలియని వేళ
మంచిమే చెడుగాయె!
ఈ పూసరుల సిరులు
యెంకి వవసరమటే? హోను...

# నీటి చిత్రాలు

కొంటె పటముల మీల గొనిరాసె నేడు
కోనేట కిరణాల కుంచె రేరేడు ?
పరువమగు జత మీలు
పరుగులిడు రతనాలు
ఎదురు సన్నాహాలు
బెదురు బెదురు సుఖాలు          కొంటె...

సరికిసరి బేరాలు
అరకంట సరసాలు
అలలగని బింబాలు
పలటిల్లు పాశాలు          కొంటె...

నిలువబో కలువ సం
కెలల తగిలిన కాళ్ళు
వలయాల పయనాలు
కళలు వెలసిన మీలు          కొంటె...

ఎంకి కిడి బహుమతులు
యీ నీటి చిత్రాలు—
అలసి మునిగెడు మీలు
ఆకాశమున దేలు !          కొంటె...

బొమ్మపై ఖరె కులికి
కొమ్మ మాడిటి కంటి          కొంటె...

# అఱకం వ

ఎంతెంత దూరాన
ఎందరిలో నే నున్న...
సూటిగా నా వెనుక చూసె నా యెంకి
చురుకి నే తనవైపు

◆ ◆ ◆ ◆

ఏటవల నే బోయి
యిల్లు చేరని రేయి—
ఏటి దీపము పళ్ళ నిడిన నా యెంకి
వెలుగులో నే నచట మొలవవలసినదే!

◆ ◆ ◆ ◆

కథనడుమ మా జోడు
నిదుర దోగిననాడు...
కథకొస తళుకుగోరి కలగనెన యెంకి
కలను నే జోరి కథలు తెలుపవలసినదే!

# ముసి ముసులు

యెంకి జలకపు పలుకు లెచట నిదుకొందు?
ఎంత దాచిన చెఱుకు లెగురు నిందండు!

మడుగున జలకమాడ
మా నీడ అలలపై
గోరంత మా నటన
కొండంత జేసెనట — యెంకి జలకపు...

నీలపై మా రహ
స్యాల గొని తీర తీ
రాల పరుగిడి మమ్ము
గాలె యెగతాళి యట! — యెంకి జలకపు...

మెరుపు మేఘుల మించు
సరసులను మము గాంచి
ఆకసమె పులికి మడు
గడుగున వ్వడినదంట! — యెంకి జలకపు...

రతనాల వేదికను
రవల చాందిని కింద
ముత్తెపు తలంబ్రాలు
ముసిముసుల పెళ్ళంట! — యెంకి జలకపు...

# దేవసుందరి

దీప సుందరితోటి సాపత్యమా నాకు
దీప సుకుమారి దరిచాపు చనగలనా!

రంగుకోక ధరించి
రాజు రాక తపించు
నీడలను తేలివి విడ
నాడి కన నుంకించు దీపసుందరి...

రెప్ప వాల్చక మింతు
లెక్కించు చుక్కలను
అలికిడికి పులికిపడు
నలుదెసల పరగబడు! దీపసుందరి...

నిలువంత చెవి జేసి
పిలుపు విన నోరగిలు
కటి బిగించును శిరసు
కాని రెమ్మని విసురు దీపసుందరి...

కెవ్వుమని కెంపబడు
నవ్వు నాలుక సాచు.
"రాజా"యనుచు నెగిరి
"రా రా" యనుచు కునుకు దీపసుందరి...

వేచన సుఖాన మను
వెలుగుచు సుహాస వను దీపసుందరి...

# జాలి

రాలు రేలును పూలె జాలి నొలికెడురా?
వేలుపే నీ కంటె చాల సులభుడురా

నా యలికి నేనె
రేయి కొండల నడల
శిఖర శిఖరమ్ము నీ
ముదమె చూపునురా! రాలు రేలును...

ఒక్కన నెమళ్ళ గలి
చుక్కల మెయిళ్ళగొని
నీ కళ్ళ నీ నిలువె
నింగి రాయనురా? రాలు రేలును...

పూ లతలె నా వెతల
పొలిచి మెలికెల్లారి
వొళ్ళు జల్లొన నీన్నె
కళ్ళ గట్టునురా! రాలు రేలును...

ఏమి యడుగకే గుడిని
సామికడనే నిలిచి
హారతీయగ వెలుగె
మూర్తి నీదేరా! రాలు రేలును...

వుసురుల పసలు చెల్లి
ఒంటినై యుంటుగని! రాలు రేలును...

# మరపు

ఏటికోయి మన చెలిమి-నీకు చిత్తరువుల కలిమి?
కలయె తేలుపు మన మనసుల కలయికల నిజానిజాల!

అలక నలసి నేను కునుక
తెలివిని నను నీవు చెనక—
కనకె నీ సరాగ సరణి
కల రెక్కల పరతు దివిని! ఏటికోయి...

కనులు కునుక బొమ్మలు కులుకు
నని నను తనివార కనెదు—
యెరుగ వింత కలలో నా
మురుగు మరులు తిరుగు తెరలు! ఏటికోయి...

నీ యెప పూయల లీ యెద
హోయెప కల పలుహోకల
కలలో కలగందు నొకటు
తెలివి నిదుర లచటు సదటు! ఏటికోయి...

యీ నంపసమున నిను నను
ఆనంద సుఖమున మరతు!
కలలో నను చూతువేమొ
కత్తి కెరను జేతువేమొ! ఏటికోయి...

# జయ భే రి

కళలీను వనమె వెల-వెల లేల నోయీ?
వనలక్ష్మి కనగాచు-కొసుదినము లేమో!

*　　*　　*　　*

వుండుండి పూలతుల-పులికె నేమోయీ
కడుపులో పాప చ-క్కాలిగింతలేమో!

*　　*　　*　　*

నిలుక పావురము లటు-చింపు లేలోయీ?
ఆప్తమిత్రుని రాక-కాత్రతమో యేమో!

♦　　♦　　♦　　♦

వురుములు మెరుపులాయె-దరికి రావోయీ!
జయభేరితో వెలుగె యదసేయునేమో!

# శివశివా

**తనివితీరలేదే ఆ తరుణ మాగిపోదే!**
**కార్తీక దీపాల గంగ కలలె కందునే పదేపదే!**

తలకిందు తపసున కాశి
నిలిచె గంగ నను నీ వగ!
శంకరుడీ యెరుగ డింత
సావాసన్మను నీ వగ! తనివి...

నీలను మన వేలు వేలు
కిలింపగ వెవకు సుకము!
నను తాకిన అలయె నిన్ను
పెనఁగొన నీ పులక తళుకు! తనివి...

నీ కరముల వెలుగు గంగ
నా శిరమున అభిషేకము!
"శివశివా" యనంగ ప్రజలు
సిగ్గున మునిగెడు నీ భ్రమ! తనివి...

ఉదయమె నా దోయిలి నే
వుదక ధార లుంచు రక్తి
బింబు బిందు కోటి
సూర్యబింబము లొలికించు శక్తి! తనివి...

# బరిణె

కలవారి గని అలంకారాలు గొనుట
పులి బోలదలిచి వాతలనింపు కొనుచె!

ఘనులు తమ సకియలను
మణులతో కైసేయ
ఆకు లలములె యెంకి
కాయె నా యిడు సరులు                కలవారి...

ఆకుల పులపు సరులె
వే కనులలో కదిలె
మెప్పున మెరిసె కనులు
నిప్పుల గురిసె మణులు!                కలవారి...

పనితన మనగ సఖులు
పసలేదనగ ఘనులు
పలువాయి సమదాల
నలిగె'నాకుల సరులె!                కలవారి...

వెలవోని మా సరులు
నిలువ నీడ నొసంగి
స్వంతమటు నాచె నొక
వలపు పలుకుల బరిణె!                కలవారి...

నను గూడ నచె దాచు
మని పొగిలే నా యెంకి!                కలవారి...

# యెంకితనము

ఆ చిత్రముకు మెరుగు నీ చక్కదనమే!
యీ చిత్రముకు వెలుగు నీ యెంకితనమే!

కొమ్మ నొక చేయూని
గోవు నొక చేయూని
వేళ్ళు కదిపితివా నే
మళ్ళ జత దిగియాడ! ఆ చిత్ర...

చిలుక పావురము నీ...
చేవ్రాల చెంపగొని—
అంత ననుగని వింత
అంత మీ మువు రెగుర! ఆ చిత్ర...

కోడె పసిలేడి నడి
కోన నిను పసిగట్టి.
"నేను నే" నని యురికి
నిను తాకి కనుమూయు! ఆ చిత్ర...

మేట కను చాటొనగ—
తోట నీడల తెరలు
నాటి వెన్నెల నావ
నా నీ-మరువ! ఆ చిత్ర...

# చిలుక పలుకు

ఎకసకె మెవరికి తెలుసు?
ఎంకి చిలుక మనసు గడుసు!   ఎకసకె...

"పేరంటము పిలిచి తోటు
చూర విడుతె" యన నేనన—
చిలుకను పురికొలిసి నన్ను
"బలిరాజా" యనిపించిన   ఎకసకె...

గాయపడిన తేగకు నే
సాయమిడకె సాగిపోవ
చిలుకను వుసిగొలిపి నను
"శిబిరాజా" యనిపించిన   ఎకసకె...

కలలో తల సెలవులేకె
కానలబడి పోతినేమొ—
మెలకువగని చిలుక పిలిచి
"నలరాజా" యనిపించిన   ఎకసకె...

పూలను గద్దియ నమరిచి
బూల కిరీటము కూరిచి
"రాజా" యని తానె కోరు
రాణీ" తన మనుకొంటిని!   ఎకసకె...

ఎగతాళియు యెంతొ సొగసు
ఎంకిచిలుక మనసె మనసు!   ఎకసకె...

# చెర

కరములు సిరులు పరుల కారింపనా?
యెంకి
రను తెత్తి నా రాజు గతు లెరుగునా!

నారాజు కగు కయ్యి
రే రాజు చేర” నని
కయ్యి సదురును యెంకి
చంద్రు గని కనులార్చు! కరములు సిరులు...

పానుపున మా బోటి
పవళింపు భావించు
వెచ్చ వెచ్చని పాన్పు
పై విధుల లాలించు? ”

తనను వెన్నెల సోక
తప్పువలె కోపించు
“రాజు పనగను రాజు
రాడ?” యని తలయూచు! కరములు సిరులు...

నే రాక తను తరల
నా రాక గని మరలు
కళ్ళతో చందురుని
కైపుగొని నిదురించు! కరములు సిరులు...

దూరాల దొర పైని గారాల రాజుకీ
కరములు సిరులు పరుల గారింపనా
యెంకి
కనుతెత్తినా రాజు గతులెరుగునా?

# రే వె లు గు

ఎవరైన యెపుడైన యేవాడనైన
యింత జాలి గనేర యెంకి చిత్రాలు?

మెయిలు జోరె చంద్రుడని
భయపు మిష నా యెంకి
పూ సజ్జె నా పజ్జ
పోగుపడ-ఆరటము! ఎవరైన యెపుడైన

మబ్బు వెలువడు చంప
మామ గని, తన చీర
చెరగు మాటిడి నన్ను
జీరు సిగ్గరితనము! ఎవరైన యెపుడైన

కళ్ళ ములుకులు దించె
కంఠపాశము లేసె
"తరి యనెను ఆకులము! ఎవరైన యెపుడైన

కిరణాలు నువులేని
"దృష్టి తొలగగ తనను
తిలకముగ నే గొనిన
నెలవంక నా రాజు
తులయె యను అతిశయము! ఎవరైన యెపుడైన

రేవెలుగు గీ వెలుగు
నా వెనుకె యడు మతము! ,,

# ఉయ్యాల

ఎంకి పూగెను కొమ్మ వుయ్యాల! చంద్ర
వంక పూగెను బొమ్మ వుయ్యాలా!

ఏటిపై కొమ్మ నూ
యెల యెంకి అమరించె
నీటి బొమ్మ వుయాల
నెలవంక వెలయించె ఎంకి...

ఎంకి వన్నెల చీర
నేగిరె వెన్నెల పూలు
ఎండుటాకుల గొలుసు
వెండి తీగెలు చేరె! ఎంకి...

సిగపూలు ముంగురులు
చిరు మువల మొలనూలు
ఒకచే సదురుకొనుచు
ఒయ్యారమే పూగె! ఎంకి...

తీగల నడుమ నూగె
దీపమై తిలకమై
పీఠమై—ఎంకికి—కి
రీటమై నేలవంక? ఎంకి...

మున్నెటి యా జోడె
అనాటికీనాడు ఎంకి...


# తపస్సు

"సాగరుని సల్లాపమా అల
చందురుని యుల్లాసమా సిక
తాతలాల విలాసమా
ఆ పగిని బంధించు నీ కనుపాపనేయ్యది తాపసీ?"

కలదు నా పాలకుని కంటను
కడలి, కలదీ చందమామయు
అలల తలపై నాట్యమాడుదు
రచట దంపతు లెవ్వరో?

ఆట కలరును సాగరుండును
అలల ననుకూలముగ నడుపును,
దంపతులు నింపుదు రతని రత
సంపు కాంతుల కాన్కలన్

బాల భక్తులవలె నిలింపుల
లీల శంపాలతిక యన, గో
పాలు దరహాసాంచలమువలె
నటన సలిపిరి చిటికలో!



# సూచిక


| పాట మొదలు | పాట పేరు | రాగము | తాళము |
|---|---|---|---|
| అద్దములో-నారాజు | ముత్యాలపేరు | దేవగాంధారి | ఖండ-ఏక |
| అద్దమేలంటిది | కనుపాప | యమునాకళ్యాణి | ,, |
| ఆ చిత్రముకు | ఎంకితనము | కానడ | కురుజంపె |
| ఆటపాటలలోనె | మాటకోటలు | మోహన | ,, |
| ఆడనే సుక్కాని | ఎంకితో బద్రాద్రి | కేదరగౌళ | ఖండ-ఏక |
| ఆనాటి నావోడు | ఆనాటి నావోడు | ముఖారి | ,, |
| ఆపలేనే ఎంకి | పడవ | మాయామాళవగౌళ | ,, |
| ఆరిపేయవే | దీపము | యమునాకళ్యాణి | ,, |
| ఇంక నను పిలిచేర? | ఎంకికళ | కురంజి | కురుజంపె |
| ఈరేయి నన్నొల్ల | కలతనిదర | నాధనామక్రియ | ,, |
| ఉత్తమఇల్లాలినోయి | ఉత్తమఇల్లాలు | ముఖారి | ఖండ-ఏక |
| ఎంకిజలకపు | ముసిముసులు | మధ్యమావతి | కురుజంపె |
| "ఎంకి"నాపేరితని | నటీనటులు | మధ్యమావతి | ,, |
| ఎంకి పులకల | కుచ్చితాలు | మధ్యమావతి | ,, |
| ఎంకి వూగేను | ఉయ్యాల | మోహన | ,, |
| ఎంతెంత దూరాన | అణుకువ | సౌరాష్ట్రి | ,, |
| ఎకసకెమెవరికి | చిలుకపలుకు | తోడి | ,, |
| ఎక్కవే కొండ | ముందుగతి | ఆనందభైరవి | మిశ్రచాపు |
| ఎవరైన ఎప్పుడైన | రేవెలుగు | కాంభోజి | కురుజంపె |
| ఏటికోయి మనచెలిమి | మరుపు | యమన్ | రూపకం |
| తపసు నేజేయి | కలపోత | నాదనామ క్రియ | కురుజంపె |
| నా మాట తెలుపవే | కాశీరాణి | మధ్యమావతి | ,, |
| నాయాన రగిలింప | పూలయుద్ధం | సౌరాష్ట్రి | కురుజంపె |

| పాట మొదలు | పాట పేరు | రాగము | తాళము |
|---|---|---|---|
| నా సిన్ని తమ్ముణ్ణి | మాయదారి తమ్ముడు | ఆనందభైరవి | ఖండ-ఏక |
| నిన్న నా కలలోన | ఎంకి కల | సావేరి | మిశ్రచాపు |
| నీతోటె వుంటాను | సత్తెకాలపు నా ఎంకి | మోహన | చతుశ్ర-ఏక |
| నేవెల్లిపోయి | కటిగ్గుండెల | నాదనామక్రియ | ఖండ ఏక |
| నావంటె | నా ఎంకి | | |
| పడుకుంటె నాకేటొ | ఎంకి పయనం | మాయామాళవగౌళ | ఖండ-ఏక |
| పదిమందిలో ఎంకి | ఎంకిసూపు | నాదనామక్రియ | ,, |
| పూలదాసలు తెలుప | పూలబాసలు | నాటనారాయణి | కురుజంపె |
| పూలబూరను | యెంకిరాణి | పూరీకళ్యాణి | ,, |
| పూవునేనైతే? | సరాగాల | సింధుభైరవి | ,, |
| పోనులేనేనింక | పూలసేవ | భాగేశ్వరి | ,, |
| మనకేల ఎడబాటు | వనదేవి | సారంగ | ,, |
| మనిసేసాలు | సాలు! సాలు! | కాఫి | చాపు |
| యాడుంటివే | దూరాన నాయెంకి | కాఫి | చతుశ్ర-ఏక |
| యింతేనటేసంద్రము | సంద్రం | బేహాగు | కురుజంపె |
| యిప్పుడెటువంటి | అడ్డగింపు | దేవగాంధారి | ,, |
| యీయేపునోయావు | వంట సేలకే పయనం | కాఫి | ఖండ-ఏక |
| యీరేతిరొక్క తెవ | యేటిదరీ నా ఎంకీ | పూరికళ్యాణి | ఖండ-ఏక |
| యీసందెకీయండ | ఏకాంతాలు | చక్రవాకము | కురుజంపె |
| ఎంకితో తీర్తాని | పిల్లోడు | నాదనామక్రియ | ఖండ-ఏక |
| ఎంకివస్తాదాని | ఏరిసరదాలు | కేదారగౌళ | ,, |
| ఎంకివొంటిపిల్ల | నమిలి మింగిన నాఎంకి | ముఖారి | ,, |

| పాట మొదలు | పాట పేరు | రాగము | తాళము |
|---|---|---|---|
| ఏ లోకమో పోక | రాకపోకలు | ముఖారి | ఝంపె |
| ఏ వూరో నే బోవ | పౌరుషము | బిళహరి | ,, |
| కత్తిమీదసాము | సాము | సావేరి | ,, |
| కరములు సిరులు | చెర | బిలహరి | ,, |
| కలపూలసరులు | కలకలిమి | సురటి | ,, |
| కలవారిగని | బరిణె | పున్నాగవళి | ,, |
| కళలీనువదనమె | జయభేరి | కేదారగౌళ | ,, |
| కొంచెపలములు | నీటిచిత్రాలు | శహన | 3 |
| కొండతిరిగి | కో,కోకో | యదుకులకాంభోజీ | రూపకం |
| కొమ్మలో కోకిలా | రాగతనం | సింధుభైరవి | త్రిశ్రలఘువు |
| కోటిగొంతులు | వెలుగునీడలు | మధ్యమావతి | ఝంపె |
| గుండెగొంతుకలోన | ముద్దుల నా ఎంకి | బిలహరి | ఖండ-ఏక |
| గోవుమాలచ్చిమికి | గోవు మాలచ్చిమి | హిందూస్థానీతోడి | ఖండ-ఏక |
| జామురేతిరియేళ | వానలచ్చిమి | బేహాగ్ | ఖండ-ఏక |
| తనివితీరలేదే | శివశివా | అఠాణా | రూపకం |
| తనువంత నారాజు | నేను-తాను | సింధుభైరవి | ఝంపె |
| తోటవూసంటే | తోటవూసు | మాయ మాళవగౌళ | ఖండ-ఏక |
| దీపసుందరితోటి | దీపసుందరి | ధన్యాసి | ఝంపె |
| దూరాన నారాజు | ఆ కాలపు నాఎంకి | సామ | ఖండ-ఏక |
| నన్నిడిసి పెట్టెల్లినాడే | నాఎంకి | నాదనామక్రియ | ,, |
| తన్ను తలుసుకు | కనుబొమ్మ | మాండు | ,, |
| నా పక్క తిరిగి | ముందుపుటక | మాయా మాళవగౌళ | చాపు |
| నా పేరే నారాజు | నాగరీకలు | ఆనందభైరవి | ఝంపె |

| పాట మొదలు | పాట పేరు | రాగము | తాళము |
|---|---|---|---|
| ఎంకి, నాతోటీరాయే | ఎంకితో తిరుపతి | ఫరుజు | చతుర్శ-ఏక |
| ఎనకజల్మము | ఎర్రి నాఎంకి | మధ్యమావతి | ఖండ-ఏక |
| ఎన్నానిసెప్పేది | ఎంకిముచ్చట్లు | నాదనామక్రియ | ,, |
| రవలవెలుగులగంగ | తబ్బిబ్బు | యమునాకళ్యాణి | కురుజంపె |
| రాలురేలునుపూలె | జాలి | సింధుభైరవి | ,, |
| రావొద్దె నాపక్క | రావొద్దె | ఆనందభైరవి | ఖండ-ఏక |
| లేపకే నాఎంకి | తెరచాటు | సావేరి | కురుజంపె |
| వుత్తమాటలు నీవు | వుత్తమాటలు | దేవగాంధారి | ఖండ-ఏక |
| సాగరుని సల్లాపమా | తపస్సు | యమునాకళ్యాణి | త్రిపుట |
| సాటేలా? నీకు | సాటేలా? | యమునాకళ్యాణి | ఖండ-ఏక |
| సుక్కెక్కడున్నాదో | సుక్క | మోహన | ఖండ-ఏక |

....✿....